

మీతో సహా ఎమ్మెల్యేందరూ అసెంబ్లీకి రండి

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటవుతున్నాయ్

సంపుటి : 03 సంచిక : 334 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 20-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## పండగ ముందే మద్యం ధర పెంచారు.. భూముల విలువ కూడా పెంచేశారు.

### చంద్రబాబూ.. ఇదేం పాలన..?: బొత్స

సాల్మన్ హత్యపై ఆగ్రహం.. చంద్రబాబు పాలనపై బొత్స విమర్శలుల

భూములు కొనాలంటే షాక్ కొట్టేలా ఉన్నాయి. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. ఇప్పటికీ యూరియా అధిక ధరకే దొరుకుతుంది" అంటూ మండిపడ్డారు.'



ఈ ఏడాది ఏ వర్గానికి సంక్రాంతి పండగ సంతోషం లేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పండగ ముందే మద్యం ధర పెంచారు.. భూముల విలువ కూడా పెంచేశారు.. భూములు కొనాలంటే షాక్ కొట్టేలా ఉన్నాయి. మిగతా 2లో

## కలుషిత నీరు అందించేదే స్మార్ట్ సిటీనా?



మధ్యప్రదేశ్ లో కలుషిత నీరు తాగి ఆస్పత్రిపాలైన వారిని, బాధిత కుటుంబాలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కలిశారు

ఇండోర్ లో డ్రెయిన్ పైప్ పగిలి తాగునీటితో ఆ నీరు కలవడంతో పలువురు అనారోగ్యం పాలవడంతోపాటు కొందరు మృత్యువాతద పడిన సంగతి తెలిసిందే.

మధ్యప్రదేశ్ లో కలుషిత నీరు తాగి ఆస్పత్రిపాలైన వారిని, మిగతా 2లో

## వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ప్రవహిస్తే, ఇప్పుడు పొలాలకు నీళ్లు పారుతున్నాయి

### గ్రామాల అభివృద్ధే లక్ష్యం

వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులుముతున్నారంటూ ఆగ్రహం

పల్నాడు ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



కుట్రల వల్లే వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని విమర్శలు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పల్నాడులో రక్తం ఏరులై పారితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో పంట భూములకు సాగునీరు పారుతోందని పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మిగతా 2లో

## స్కిల్ యూనివర్సిటీలో చేరాల్సిన మొదటి విద్యార్థి సీఎం రేవంతే



❄తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీని 'బ్రిటిష్ జనతా పార్టీ'గా అభివర్ణించడాన్ని ఆ పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు.

❄కాంగ్రెస్ పార్టీయే ఒక బ్రిటిష్ సివిల్ సర్వెంట్ (ఏ.ఓ.హ్యూమ్) ద్వారా స్థాపించబడిందని, ప్రస్తుతం అది 'ఇటలీ నేషనల్ కాంగ్రెస్' గా మారిపోయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

❄గాంధీ పేరును కాంగ్రెస్ రాజకీయాల కోసం వాడుకుంటోందని, నిజానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్‌ను రద్దు చేయాలన్నదే గాంధీ గారి అసలు కోరికని, ప్రజలు కాంగ్రెస్‌ను ఓడిస్తూ గాంధీ గారి ఆశయాలను నెరవేరుస్తున్నారని తన పోస్టులో రాసుకొచ్చారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీని 'బ్రిటిష్ జనతా పార్టీ'గా అభివర్ణించడాన్ని ఆ పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీయే ఒక బ్రిటిష్ మిగతా 2లో

## బీఆర్ఎస్‌ను 100 మీటర్ల గొయ్యిలో పాతిపెట్టాలి

### 2034 వరకూ అధికారంలో ఉంటాం

### ఊర్లలో ఆ పార్టీ దిమ్మెలు కూలాలి

### ఎన్టీఆర్, వైఎస్సార్ స్ఫూర్తితో తెలంగాణలో సంక్షేమం

### అందుకు మంత్రివర్గ సహచరులు సహకరిస్తున్నారు

మునిసిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరాలి

తెలంగాణలో ఆ పార్టీ ఉండొద్దని కక్షకట్టి, నాయకత్వాన్ని దెబ్బకొట్టిన కేసీఆర్?

ఖమ్మం జిల్లా మద్దులపల్లి సభలో సీఎం రేవంత్?రెడ్డి

కమ్యూనిస్టుల పోరాటాలే.. కాంగ్రెస్ సర్కారు చట్టాలు

వారి సహకారంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం

బీజేపీతో దేశానికి ప్రమాదం.. సీపీఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అందుకు సహచర మంత్రులు తనకు సహకరిస్తున్నారని తెలిపారు.

ఎన్టీఆర్, వైఎస్సార్‌లను ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

రాష్ట్రాలు వేరైనా, పార్టీలు వేరైనా, వారి కుటుంబాలు వేరే పార్టీలో ఉన్నా.. ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డిలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

పేదల ఆకలి తీర్చడానికి అప్పట్లో ఆయన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు.



పేదల ఆకలి తీర్చడానికి అప్పట్లో ఆయన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. అలాగే రైతులు, పేదల సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎంతగానో పాటుపడ్డారన్నారు. సంక్షేమ పథకాల అమలులో వీరిద్దరి పేర్లు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని రేవంత్‌రెడ్డి చెప్పారు.

ఎన్టీఆర్, వైఎస్సార్‌లను ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అందుకు సహచర మంత్రులు తనకు సహకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాలు వేరైనా, పార్టీలు వేరైనా, వారి కుటుంబాలు వేరే పార్టీలో ఉన్నా.. ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డిలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికే చాటి చెప్పిన గొప్ప నాయకుడు మిగతా 2లో

## తొందరలోనే రేవంత్ అధికార కోట కూలుతుంది



⌘తెలంగాణలో చంద్రబాబుకు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు.

⌘రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై డీజీపీ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

⌘దమ్ముంటే బీఆర్ఎస్ దిమ్మెలు కూలగొట్టండి. మేమేంటో చూపిస్తామంటూ జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. రోత రాతల పత్రికపై చర్యలు తీసుకోవాలని ఐఏఎస్‌ల సంఘం కోరాలి.

తెలంగాణలో చంద్రబాబుకు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై మిగతా 2లో

## పట్టాలు తప్పి ఢీకొన్న రెండు హై-స్పీడ్ రైళ్లు



ఓ హైస్పీడ్ రైలు పట్టాలు తప్పి మరో రైలును ఢీకొనడంతో భారీ ప్రమాదం చోటు చేసుకొని 21 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఓ హైస్పీడ్ రైలు పట్టాలు తప్పి మరో రైలును ఢీకొనడంతో భారీ ప్రమాదం చోటు చేసుకొని 21 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ సంఘటన దక్షిణ స్పేయిన్ లోని మిగతా 2లో

## ట్రంప్ నేరస్థుడు: ఇరాన్ సుప్రీం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారుఇరాన్ లో ఆందోళనలు, మిగతా 2లో

## 'సమయం ఆసన్నమైంది'

గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకోవాలనుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ఆశలపై డెన్మార్క్‌తో సహా ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలు నీళ్లు చల్లాయి.



గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకోవాలనుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ఆశలపై డెన్మార్క్‌తో సహా ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలు నీళ్లు చల్లాయి.గ్రీన్‌లాండ్ ను సొంతం మిగతా 2లో

## త్వరలో చాలా సంచలనాలు జరగబోతున్నాయి




❖వైసీపీ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందన్న మాధవ్

❖అక్రమాలకు పాల్పడిన వారికి తప్పకుండా శిక్ష పడుతుందని వ్యాఖ్య

❖బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీకి వచ్చామన్న మాధవ్

వైఎస్ జగన్ కోటరీపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆదివారం ఎక్స్‌లో ట్వీట్ పోస్టు చేసిన విషయం తెలిసిందే. మిగతా 2లో

## దావోస్ 2026కి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది

### స్విస్ కంపెనీలకు... మంత్రి నారా లోకేష్ ఆహ్వానం

### సహాయ, సహకారాలు అందించండి: లోకేష్

యువతకు ఉపాధి కల్పించడమే అంతిమ ధ్యేయం

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వసన్నద్ధమైందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

ఏపీని ఒక నమ్మకమైన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ గమ్యస్థానంగా నిలపడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతను గుర్తు చేస్తూ.. 90వ దశకంలోనే భారతదేశం నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో ఆయన ఒకరని లోకేశ్ కొనియాడారు.

కేవలం ఎంఓయూలపై సంతకాలు చేయడం కోసమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార, సాంకేతిక పోకడలు ఏ దిశగా సాగుతున్నాయో అర్థం చేసుకునేందుకు దావోస్ ఒక గొప్ప వేదిక అని ఆయన అభిప్రాయపడ్డారు.

దావోస్ సదస్సు అనేది అంతర్జాతీయ స్థాయి ఆలోచనల వినిమయానికి కేంద్రమని, ఇక్కడ జరిగే చర్చలు భవిష్యత్ నిర్ణయాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు

నెస్లే, రోచె, నోవార్టిస్, ఎబీబీ, లైజర్ ఇంజనీరింగ్, క్లారియంట్, హిల్టి, బుహ్లర్, బుచర్, ఫెర్రింగ్ ఫార్మాస్యూటికల్స్, ఎస్ టీ టెలిమీడియా, ఓసీ ఓర్లికాన్ వంటి కంపెనీలు తమ యూనిట్లను ఏపీలో నెలకొల్పేలా ప్రోత్సహించండి. స్విస్ లోని జ్యూరిచ్ విశ్వవిద్యాలయం, బాసెల్ యూనివర్సిటీ, బెర్న్ యూనివర్సిటీ, జెనీవా విశ్వవిద్యాలయం వంటి ప్రఖ్యాత వర్సిటీలను ఏఐ, ఫార్మా, మెడికల్ డివైస్, స్టార్టప్, ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్ లపై ఏపీ వర్సిటీలను అనుసంధానించడంలో మద్దతు ఇవ్వండి." అని లోకేష్ కోరారు.



వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వసన్నద్ధమైందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.ఏపీని ఒక నమ్మకమైన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ మిగతా 2లో

## వైసీపీ అధికారంలోకి రాగానే నారా లోకేశ్ ను అరెస్ట్ చేస్తాం: లక్ష్మీపార్వతి



▶▶ఎన్టీఆర్ పై చంద్రబాబుకు గౌరవం లేదన్న లక్ష్మీపార్వతి

▶▶ఎన్టీఆర్ కు భారతరత్న ఇప్పించడంలో వెనకడుగు వేస్తున్నారని మండిపాటు

▶▶తమ ప్రభుత్వం రాగానే లోకేశ్ పై ఎంక్వైరీ కమిషన్ వేస్తామని వ్యాఖ్య

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత లక్ష్మీపార్వతి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోసాలు, వెన్నుపోటు మిగతా 2లో

## పట్టాలు తప్పి ఢీకొన్న రెండు హై-స్పీడ్ రైళ్లు

కోర్డోబా ప్రావిన్స్ లో రాత్రి చోటు చేసుకుంది.మలగా నుండి మాడ్రిడ్ వెళ్తున్న 'ఇరియో' అనే ప్రైవేట్ హై-స్పీడ్ రైలు అడముజ్ ప్రాంతం వద్ద పట్టాలు తప్పి, పక్క ట్రాక్‌పైకి దూసుకెళ్లింది. అదే సమయంలో ఎదురుగా మాడ్రిడ్ నుండి హుయెల్వా వస్తున్న 'రెన్ఫే' సంస్థకు చెందిన మరో రైలును ఇది బలంగా ఢీకొట్టడంతో ఈ దారుణ ఘటన సంభవించింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, ఈ ప్రమాదం జరిగిన సమయంలో భూకంపం వచ్చినట్లు భారీ శబ్దం వినిపించింది.ఈ ప్రమాదంలో రెండు రైళ్లు నుజ్జునుజ్జు అవ్వగా, సుమారు 100 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. వీరిలో 30 మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో రెండు రైళ్లలో కలిపి దాదాపు 500 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. చీకటి పడటం, ప్రమాదం జరిగిన ప్రాంతం చేరుకోవడానికి వీలు లేని చోట ఉండటంతో సహాయక చర్యలకు కొంత ఆటంకం కలిగింది. రెస్క్యూ టీమ్స్, మిలిటరీ ఎమర్జెన్సీ యూనిట్లు ఘటనా స్థలానికి చేరుకుని, బోగీల అద్దాలను పగలగొట్టి లోపల చిక్కుకున్న వారిని వెలికితీశారు.స్పెయిన్ ప్రధాన మంత్రి పెడ్రో సాంచెజ్, స్పానిష్ రాజకుటుంబం ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అత్యాధునిక సాంకేతికత కలిగిన ఈ రైళ్లు, కొత్తగా నిర్మించిన ట్రాక్?పై ఎలా పట్టాలు తప్పాయనే దానిపై రవాణా శాఖ ఉన్నత స్థాయి దర్యాప్తుకు ఆదేశించింది. ప్రస్తుతం అండలూసియా ప్రాంతం నుండి మాడ్రిడ్ వెళ్లే రైలు సర్వీసులన్నింటినీ అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

## ట్రంప్ నేరస్థుడు: ఇరాన్ సుప్రీం

ప్రాణ నష్టానికి ట్రంపే కారణమని ఆరోపించారు. ఇరాన్ లో నిరసనలకు మద్దతిచ్చిన ట్రంప్ నేరస్థుడు కాక ఇంకేమవుతాడని ప్రశ్నిం చారు. నిరసనల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ పై ఆధిపత్యం చేలాయిం చడం కోసమే ట్రంప్ ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. నిరసనల్లో పాల్గొన్న వారంతా అమెరికా కోసం పనిచేస్తున్న వారే. విదేశాల నుంచి వచ్చి ఇక్కడ గందరగోళ వాతావరణం సృష్టిస్తున్నారు. ఇరాన్ లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన ఎవరినీ వదిలిపెట్టం.. అందరికీ అత్యంత కఠినంగా శిక్షిస్తామని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హెచ్చరించారు. నేను నా దేశాన్ని యుద్ధం వైపు నడిపించడం లేదు. వీలైనంత మేరకు పరిస్థితులను చక్కబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాను అని ప్రకటన చేశారు.

## 'సమయం ఆసన్నమైంది'

చేసుకోవాలని ప్రయత్నిస్తే.. ట్రేడ్ బజూకా పేరుతో బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగిస్తామని హెచ్చరించాయి. ఈ క్రమంలో ఆ హెచ్చరికలపై ట్రంప్? పరోక్షంగా స్పందించారు. డెన్మార్క్?పై ఆగ్రహ వ్యక్తం చేశారు.'రష్యా నుంచి గ్రీన్‌లాండ్‌కు ముప్పు ఉంది. దాన్ని నుంచి బయటపడేందుకు డెన్మార్క్ ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ఇప్పటికే 20 ఏళ్లు పూర్తయ్యాయి. ఇప్పుడు సమయం ఆసన్నమైంది. ఆర్కిటిక్ ప్రాంతంలో రష్యా ప్రభావం పెరుగుతోంది. అందుకే గ్రీన్?లాండ్?ను సొంతం చేసుకుని, దానిపై రష్యా ముప్పును తొలగిస్తామని ప్రకటించారు. అమెరికా తన మిత్రదేశాలను రక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.గ్రీన్‌లాండ్ భౌగోళికంగా ఆర్కిటిక్ సముద్ర మార్గాలకు కీలకమైన ప్రాంతం. అమెరికా దీన్ని తన రక్షణ వ్యవస్థలో భాగంగా చూస్తోంది. థూల్ ఎయిర్?బేస్ అమెరికా సైనిక వ్యూహంలో ప్రధాన కేంద్రంగా ఉంది. అదే సమయంలో ఆర్కిటిక్?లో రష్యా సైనిక స్థావరాలు పెంచడం వల్ల అమెరికా, నాటో మిత్రదేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.గ్రీన్ లాండ్ ప్రస్తుతం డెన్మార్క్ కు చెందిన స్వయం పాలిత ప్రాంతం. అమెరికా, డెన్మార్క్‌తో కలిసి రక్షణ చర్యలు చేపడుతోంది. డెన్మార్క్ ప్రభుత్వం కూడా ఆర్కిటిక్?లో రష్యా ఉనికిపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా-రష్యా మధ్య ఆర్కిటిక్ ప్రాంతంలో పెరుగుతున్న పోటీని మరోసారి వెలుగులోకి తెచ్చాయి. రష్యా కొత్త సైనిక స్థావరాలు ఏర్పాటు చేస్తుండగా, అమెరికా దీనిని ప్రాంతీయ భద్రతకు ముప్పుగా చూస్తోంది.

## స్కిల్ యూనివర్సిటీలో చేరాల్సిన మొదటి విద్యార్థి సీఎం రేవంతే

సివిల్ సర్వెంట్ (ఏ.ఓ.హ్యూమ్) ద్వారా స్థాపించబడిందని, ప్రస్తుతం అది 'ఇటలీ నేషనల్ కాంగ్రెస్' గా మారిపోయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. గాంధీ పేరును కాంగ్రెస్ రాజకీయాల కోసం వాడుకుంటోందని, నిజానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్‌ను రద్దు చేయాలన్నదే గాంధీ గారి అసలు కోరికని, ప్రజలు కాంగ్రెస్‌ను ఓడిస్తూ గాంధీ గారి ఆశయాలను నెరవేరుస్తున్నారని తన పోస్టులో రాసుకొచ్చారుముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'పై బీజేపీ నేతలు సెటైర్లు వేశారు. రాష్ట్రంలోని స్కిల్ యూనివర్సిటీలో 'రాజకీయాలపై కొత్త కోర్సును ప్రవేశపెట్టాలని, అందులో చేరాల్సిన మొదటి విద్యార్థి రేవంత్ రెడ్డేనని బండి సంజయ్ ఎద్దేవ చేశారు. ముఖ్యమంత్రికి రాజకీయ అవగాహన లోపించిందని, అందుకే ఇలాంటి బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళు ్లగా పెంచి పోషించిన 'బానిస మనస్తత్వం' నుంచి దేశాన్ని ప్రధాని మోడీ విముక్తి చేస్తున్నారని, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని వారు స్పష్టం చేశారు.

## త్వరలో చాలా సంచలనాలు జరగబోతున్నాయి

అయితే ఈ ట్వీట్ పై బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ స్పందించారు. ఢిల్లీలో పర్యటిస్తున్న ఆయన త్వరలో రాష్ట్రంలో అనేక సంచలనాలు జరగబోతున్నాయన్నారు. జగన్ ప్రభుత్వంలో లిక్కర్ అవినీతి మాత్రమే కాదని.. చాలా అరచకాలు కూడా జరిగాయని, వాటన్నింటిపై శిక్ష తప్పదని, కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోందని మాధవ్ తెలిపారు.దీంతో రాష్ట్రంలో ఏం జరగబోతోందోనన్న చర్చ మొదలైంది. ఇప్పటికే లిక్కర్ కేసులో చాలా మంది వైసీపీ నేతలు అరెస్ట్ అయి జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. తాజాగా మాధవ్ పేల్చిన బాంబుతో ఈసారి పెద్ద తలకాయేనా అనే ప్రశ్నలు కొనసాగుతున్నాయి. చూడాలి త్వరలో ఏం జరగబోతోందో.ఏపీ రాజకీయాల్లో త్వరలోనే సంచలన పరిణామాలు చోటుచేసుకోనున్నాయని రాష్ట్ర బీజేపీ చీఫ్ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం కేవలం లిక్కర్ అవినీతికి మాత్రమే పరిమితం కాకుండా అనేక అక్రమాలు, అరాచకాలకు పాల్పడిందని విమర్శించారు. అక్రమాలకు పాల్పడిన వారెవరికైనా తప్పకుండా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకోబోతోందని వెల్లడించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తాజాగా చేసిన ట్వీట్ పై స్పందిస్తూ ఆయన ఈ మేరకు స్పందించారు.అనంతరం పార్టీ విషయాలపై మాట్లాడుతూ, బీజేపీలో మూడేళ్లకు ఒకసారి జాతీయ అధ్యక్షుడు మారే సంప్రదాయం ఉందని చెప్పారు. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ బీజేపీ అని, దేశవ్యాప్తంగా పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. బీజేపీ జాతీయ నూతన అధ్యక్షుడి ఎన్నిక నేపథ్యంలో తాము ఢిల్లీకి వచ్చామని వివరించారు.నితిన్ నబీన్‌కు మద్దతుగా ఏపీ బీజేపీ తరఫున రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్నామని మాధవ్ తెలిపారు. ఒక్కో సెట్లో 20 మంది సభ్యులు ఉండేలా నామినేషన్లు వేస్తున్నామని చెప్పారు.

## వైసీపీ అధికారంలోకి రాగానే
## నారా లోకేశ్ ను అరెస్ట్ చేస్తాం: లక్ష్మీపార్వతి

రాజకీయాలు చంద్రబాబుకు కొత్తకాదని, ఇవన్నీ ఆయనకు అలవాటేనని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పేరుతో రాజకీయాలు చేయడం తప్ప, నిజంగా ఆయనపై ప్రేమ, గౌరవం చంద్రబాబుకు లేవని ఆరోపించారు.ఎన్టీఆర్ భారీ విగ్రహం ఏర్పాటు చేస్తామని ఇస్తున్న హామీలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకేనని లక్ష్మీపార్వతి అన్నారు. ఇతర రాష్ట్రాల నాయకులు తమ రాష్ట్రానికి చెందిన మహనీయులకు భారతరత్న ఇప్పించేందుకు కేంద్రంపై పోరాటం చేస్తుంటే... ఎన్టీఆర్ లాంటి మహానాయకుడి విషయంలో చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. నిజంగా ఎన్టీఆర్‌పై గౌరవం ఉంటే, కేంద్రంపై ఒత్తిడి చేసి భారతరత్న ఇప్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో హత్యలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, దీనికి కూటమి ప్రభుత్వమే కారణమని అన్నారు.

## మీతో సహా ఎమ్మెల్యేందరూ అసెంబ్లీకి రండి

వైఎస్ జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి రావాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు పిలుపునిచ్చారు.విశాఖలో ఎన్టీఆర్, హరివంశరాయ్ బచ్చన్ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ మాట్లాడుతూ ఫిబ్రవరిలో అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉందన్నారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు తీసుకుంటున్న వారి అంశం ఎథిక్స్ కమిటీ వద్ద ఉందని తెలిపారు. అసెంబ్లీకి ఎవరైతే వరుసగా 60 రోజులు రాకుండా ఉంటారో వారిపై అనర్హత వేటు వేయొచ్చని చెప్పారు.అసెంబ్లీ, మండలిలో వేర్వేరు పరిస్థితులు ఉండవని, ఒకే తరహాలో ఉంటాయని రఘురామ తెలిపారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నందున పార్టీకి రాజీనామా చేయాల్సి అవసరం లేదన్నారు. తాను స్వీయ నియంత్రణ పాటిస్తున్నానని, అందువల్లే టీడీపీ సమావేశాలకు హాజరుకావడంలేదని రఘురామకృష్ణంరాజు వెల్లడించారు

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటవుతున్నాయ్

పంచాయతీ ఎన్నికల్లో ఫలితాలు సరిగా రాకపోయే సరికి బీఆర్ఎస్, ను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటవుతున్నయని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ నేతల పరస్పర పొగడ్తలు మున్సిపల్ ఎన్నికల్లో వారు కుమ్మక్కు అవుతున్నట్టు స్పష్టంగా సూచిస్తున్నాయన్నారు. సీఎం మహబూబ్ నగర్ లో మాట్లాడిన తీరు ఎన్నికల్లో మాట్లాడినట్టుగానే ఉన్నదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే ఆయనకు పథకాలు గుర్తుకొస్తున్నాయని ఎద్దేవా చేశారు. రేవంత్ తన తండ్రి చనిపోతే స్నానానికి నీళ్లు లేవని కరెంటోళ్లకు చెప్పి అరగంట మోటార్ ఆన్ చేసుకున్నామని అసెంబ్లీలో చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మహబూబ్ నగర్ లో ఇప్పుడు ఆ పరిస్థితి ఉన్నదా అని నిలదీశారు. కేసీఆర్ పాలనలోనే పాలమూరు పరిస్థితులు మారాయని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ తీసుకురాకుంటే రేవంత్ సీఎం అయ్యేవారా అని.. నడుం విరగ్గొట్టి పడుకోబెట్టా అని నీచంగా మాట్లాడుతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్‌ను 100 మీటర్ల గొయ్యిలో పాతిపెట్టాలి

నందమూరి తారక రామారావు అని సగర్వంగా చెబుతున్నానని రేవంత్ పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చడానికి అప్పట్లో ఆయన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. అలాగే రైతులు, పేదల సంక్షేమం కోసం వైఎస్? రాజశేఖర్?రెడ్డి ఎంతగానో పాటుపడ్డారన్నారు. సంక్షేమ పథకాల అమలులో వీరిద్దరి పేర్లు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని రేవంత్?రెడ్డి చెప్పారు. ఆదివారం ఆయన ఖమ్మం రూరల్? మండలంలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్?, పొంగులేటి, తుమ్మల, శ్రీహరితో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్? మాట్లాడుతూ.. పేదవాడి ఆకలి తీర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.అదే నందమూరి తారకరామారావుకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. రాష్ట్రంలో ఎన్టీఆర్?కు అభిమానులు, నారా చంద్రబాబుకు సహచరులు, అనుచరులు ఉన్నారని చెప్పారు. తెలంగాణలో తెలుగుదేశం ఉండొద్దని కక్ష కట్టి.. ఆ పార్టీ నాయకత్వాన్ని దెబ్బతీసిన చంద్రశేఖర్?రావును, సమూలంగా వందమీటర్ల గొయ్యి తీసి పాతిపెట్టాలని, ఊర్లలో బీఆర్?ఎస్? దిమ్మెలు కూలాలని పేర్కొన్నారు. అప్పుడే ఎన్టీఆర్?కు నిజమైన నివాళులు అర్పించినట్లవుతుందని సీఎం చెప్పారు. బొంద పెట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎన్టీఆర్? వర్ధంతి (జనవరి 18) విషాదకరమైన రోజని సీఎం రేవంత్? చెప్పారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలి, వారి కళ్లలో ఆనందం చూడాలని రెండు రూపాయలకే కిలోబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఎన్టీఆర్?.. పేదలకు తెల్ల అన్నం తినే అవకాశం కల్పించారని తెలిపారు. నాడు ఆయన ప్రవేశపెట్టిన పథకాన్ని.. నేడు ఇంకా వినూత్నంగా పేదలకు అందుబాటులోకి తీసుకెళ్లేందుకు మంత్రి ఉత్తమ్?కుమార్?రెడ్డి కష్టపడి పనిచేస్తున్నారని రేవంత్? చెప్పారు. రాష్ట్రంలో 3.15 కోట్ల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రేషన్? కార్డు రావాలంటే ఉన్నోళ్లు ఎవరైనా చనిపోవాలన్న పరిస్థితి ఉండేదని.. కాంగ్రెస్? ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికీరేషన్? కార్డు అందేలా చూస్తున్నామని తెలిపారు. ఇంకా ఎవరైనా రేషన్? కార్డు రాని పేదవారు ఉంటే కార్డు ఇవ్వాలని ఉత్తమ్?కుమార్?రెడ్డికి సూచించారు. ఇక 2004లో ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన వెంటనే తొలి సంతకాన్ని రైతులకు ఉచిత కరెంటు ఇచ్చే ఫైలుపై పెట్టిన వ్యక్తి వైఎస్? రాజశేఖర్?రెడ్డి అని రేవంత్? అన్నారు. నాడు ఏడు గంటల ఉచిత కరెంటుతో ప్రారంభమైన పథకం నేడు పేదలు, రైతులకు అవసరమైన 30 లక్షల పంపుసెట్లకు 24 గంటలూ ఉచిత విద్యుత్తు అందిచే స్థాయికి చేరిందని చెప్పారు.అలాగే 55 లక్షల పేదల కుటుంబాలకు 200 యూనిట్లు ఉచితంగా కరెంటు ఇస్తున్నామన్నారు. తెలంగాణ వచ్చిన పదేళ్లలో కేసీఆర్? డబుల్?బెడ్?రూం అని ఊరించాడని, ఎవరికైనా డబుల్?బెడ్?రూం ఇళ్లు వచ్చాయా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన గృహనిర్మాణ శాఖను పునరుద్ధరించి.. మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పేదవాళ్ల కళ్లలో ఆనందం చూడడానికి 4.50 లక్షల ఇళ్లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఏప్రిల్? తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్? తీసుకుంటుందని తెలిపారు. పదేళ్లు చంద్రశేఖర్‌రావు చేతికి రూ.20 లక్షల కోట్లు వచ్చాయని.. అవి ఎక్కడికి పోయాయో తెలియదని చెప్పారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రెండు లక్షల ఇళ్లు కట్టి ఉన్నా పదేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పేదవాళ్లకు దక్కేవని అన్నారు. తమ ప్రభుత్వం ప్రతి పేదవాడికీ ఇల్లు మంజూరు చేసి ఆత్మగౌరవంతో బతికేలా పథకం కొనసాగిస్తోందన్నారు. ఈ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి బీఆర్?ఎస్? నేతలు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారని రేవంత్? ఆరోపించారు. అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నాడు మాయలేడి రూపంలో నేడు సోషల్? మీడియా రూపంలో వస్తున్నారన్నారు.1994 నుంచి 2004 వరకు టీడీపీ అధికారంలో ఉందని, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉందని, 2014-2023 వరకు బీఆర్?ఎస్? ఉందని.. 2023 నుంచి 2034 వరకు కాంగ్రెసే అధికారంలో ఉంటుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలన అందుతోందని, 70 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని తెలిపారు. ఆడబిడ్డ చేతిలో నగదు ఉంటేనే ఆ ఇల్లు బాగుంటుందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రూ.350 కోట్లు వెచ్చించి ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించామని వివరించారు. రూ.27 వేల కోట్లు సున్నా వడ్డీ కింద రుణాలు ఇచ్చామన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం

సీఎం మాట్లాడడం ఏంటంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి, హోంమంత్రి పదవుల్లో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. "ముఖ్యమంత్రివా లేక ముఠా నాయకుడివా?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను మరిచి, అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా మాట్లాడటం ద్వారా సీఎం తన స్థాయిని దిగజార్చుకున్నారని విమర్శించారు.తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకు ఉన్న స్థానాన్ని చూసి ముఖ్యమంత్రికి మైండ్ బ్లాక్ అయినట్లుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని, తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టు కుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సీఎంకు మతిభ్రమించిందని, ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు. సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే కేసులు పెట్టి అరెస్టులు చేసే పోలీసు శాఖ, ఇప్పుడు నేరుగా హింసను ప్రేరేపించేలా మాట్లాడిన ముఖ్యమంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి, సీఎంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆరచవతీతీచస్ పక్షాన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా తన పాత బాస్ ఆదేశాల మేరకే తెలంగాణ జలహక్కులను కాలరాశారని, నేటి వ్యాఖ్యలతో ఆయన నిజస్వరూపం బట్టబయలైందని అన్నారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని అర్థం కావడంతోనే, దాని నుంచి బయటకు దూకేందుకు రేవంత్ రంగం సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు, మరోవైపు టీడీపీని రాష్ట్రంపై రుద్దే ప్రయత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు ద్రోహం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు.శాంతిభద్రత లను కాపాడాల్సిన రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ అసాంఘిక చర్యలు, నేరాలను ప్రోత్సహించేలా సీఎం రేవంత్ మాట్లాడటం సిగ్గుచేటు అని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ జెండా గద్దెలను ధ్వంసం చేసి పార్టీని రాజకీయంగా బొందపెట్టాలని రేవంత్?రెడ్డి పిలుపునివ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నువ్వు ముఖ్యమంత్రివా లేక ముఠా నాయకుడివా'అని రేవంత్‌ను ప్రశ్నిస్తూ కేటీఆర్? ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రిగానే కాకుండా హోంమంత్రి బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్న రేవంత్‌రెడ్డి.. కనీస సోయి లేకుండా ఇలాంటి హింసాత్మక పిలుపు ఇవ్వడం అరాచకానికి దారితీస్తుందని హెచ్చరించారు. గడిచిన పదేళ్లలో శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణలో ఇప్పుడు అరాచక పర్వానికి ద్వారాలు తెరిచేవారు అధికారంలో ఉండటం రాష్ట్రానికి పట్టిన దరిద్రమని కేటీఆర్ వ్యాఖ్యానించారు.తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాపై ఉన్న చెక్కు చెదరని అభిమానాన్ని చూసి ముఖ్యమంత్రికి మైండ్ బ్లాక్ అయ్యిందని, అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కేవలం రెండేళ్లలోనే అట్టర్ ఫ్లాప్ పాలనతో ప్రజల్లో వ్యతిరేకతను మూటగట్టుకున్న రేవంత్?రెడ్డికి పూర్తిగా మతిభ్రమించిందని ఖమ్మం సభ సాక్షిగా తేలిపోయిందని విమర్శించారు. సోషల్ మీడియాలో చిన్న పోస్టుకే చురుగ్గా స్పందించి అరెస్టులు చేసే పోలీస్ శాఖ, డీజీపీ..ఇప్పుడు ముఖ్యమంత్రి చేసిన ఈ తీవ్రమైన, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా టీడీపీ పాట పాడటం వెనుక ఉన్న అసలు కుట్రతెలంగాణ సమాజానికి అర్థమైందని కేటీఆర్ అన్నారు.గత రెండేళ్లుగా తన పాత బాసు ఆదేశాల మేరకే తెలంగాణకు తీరని నష్టం చేసేలా జల హక్కులను కాలరాశారని, ఈ రోజు ఆయన చేసిన ప్రకటనతో నిజస్వరూపం బట్టబయలైందని ఆరోపించారు.

# పండగ ముందే మద్యం ధర పెంచారు.. భూముల విలువ కూడా పెంచేశారు.

ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. ఇప్పటికీ యూరియా అధిక ధరకే దొరుకుతుంది" అంటూ మండిపడ్డారు."విద్యార్థుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ ప్రభుత్వం వచ్చాక రూ. 5వేల 600 కోట్ల బకాయిలు ఉన్నాయి. రెండు నెలల నుంచి ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు జీతాలు కూడా ఇవ్వలేదు. ఆరోగ్యశ్రీ పూర్తిగా అటకెక్కిపోయిందని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్ కో ప్రాజెక్ట్ వైఎస్సార్?సీపీ హయాంలోనే వచ్చింది. గ్రీన్ కో కంపెనీకి అభినందనలు. మేము పారిశ్రామిక వేత్తలను ప్రోత్సాహించాం. రియల్ ఎస్టేట్ కంపెనీలకు మేము భూములు ఇవ్వలేదు" అని బొత్స పేర్కొన్నారు.ఈ రెండేళ్లలో రైతులకు చంద్రబాబు ప్రభుత్వం ఏం చేసింది?. ప్రభుత్వం నుంచి ఎవరైనా సమాధానం చెప్పండి. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా?. గతంలో ఎప్పుడైనా గ్రామ బహిష్కరణ ఉందా..?. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా..?. ఊరిలోకి వస్తే మనుషుల్ని చంపేస్తారా..?. దహన సంస్కారాలకు వెళ్లాలంటే ఆధార్ కార్డులు చూపించి వెళ్ళాలా?. పవన్ కళ్యాణ్? పెద్ద పెద్ద మాటలు చెప్తారు కదా. ఇలాంటి ఘటనలపై ఎందుకు మాట్లాడటం లేదు.సాల్మన్ హత్య అత్యంత దారుణం. ప్రజాస్వామ్యానికి మన దేశం తల్లి లాంటిది అని ప్రధాని మోదీ అంటున్నారు.. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా..?. ప్రధాని రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ బహిష్కరణలపై కూడా స్పందించాలి. కూటమి పాలనలో ఏమి జరుగుతుందో ప్రధాని తెలుసుకోవాలి. సాల్మన్ హత్య అత్యంత దారుణం.. తీవ్రంగా ఖండిస్తున్నాం.. చంద్రబాబు.. ఇదేనా పరిపాలన..?ఏం చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకున్నావ్?.. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, సామాన్యులకు ఎక్కడా మేలు చేయడం లేదు. వైఎస్సార్? సంక్షేమ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు. సంక్రాతి మూడు రోజులు.. ఏ టీవీ చూసినా.. కోడి పందాలే. రాష్ట్రంలో పరిస్థితులు దిగజారిపోతున్నాయి. ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ఎక్కడా అందుబాటులో ఉండటం లేదు. పరిశ్రమలతో మా హయాంలో జరిగిన ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు అవే ఒప్పందాలు కార్యరూపం దాల్చుతున్నాయి" అని బొత్స చెప్పారు.సీఎం చంద్రబాబు పాలనపై మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. సంక్రాంతి నేపథ్యంలో పెరిగిన మద్యం, భూములు, యూరియా ధరలపై ఆయన విమర్శలు కురిపించారు.అలాగే పల్నాడు జిల్లా పిన్నెల్లిలో జరిగిన సాల్మన్ హత్య ఘటనను ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. సంక్రాంతి పండగతో ఏ వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. అన్ని ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటి వరకూ చెల్లిందన్నారు. ఆరోగ్యశ్రీని అటకెక్కించారని వ్యాఖ్యానించారు. రెండు ఏళ్లుగా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వల్ల రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. గ్రామాల్లో బహిష్కరణలు పెరిగిపోయాయని చెప్పారు. దహన సంస్కారాలకూ ఆధార్ చూపించాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు.ఇక పిన్నెల్లిలో జరిగిన సాల్మన్ హత్య పై బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. సాల్మన్ హత్య అత్యంత దారుణమని మండిపడ్డారు. కూటమి పాలనలో ప్రజా స్వామ్యం అమలవుతున్న తీరుని ప్రధాని మోడీ తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ బహిష్కరణలపై కూడా మోడీ స్పందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు సామాన్యులకు ప్రభుత్వం వల్ల మేలు జరగడంలేదని బొత్స ఆరోపించారు.హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. నైనీ టెండర్ల అంశంపై సంచలన ఆరోపణలు చేశారు. కాంట్రాక్టు సైట్ విజిట్ పద్ధతి నైనీ బ్లాక్‌లో పెట్టారు, అందువల్ల నైనీ బ్లాక్ టెండర్లు రద్దు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి అన్నారని అయితే ఈ కాంట్రాక్టు సైట్ విజిట్ పద్ధతి మన రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ ఎక్కడా లేదన్నారు. వెస్టన్ కోల్ ఫీల్డ్, కోల్ ఇండియాలో కూడా లేదు. అలాంటిది రేవంత్ ప్రభుత్వం వచ్చాక 2024లో సైట్ విజిట్ విధానం తెచ్చారన్నారు. ఈ విధానం వచ్చాక మొదటి లబ్దిదారులు రేవంత్ బామ్మర్ది సుజన్ రెడ్డి అని ఆరోపించారు. ఆయన కంపెనీ శోదా కన్స్ట్రక్షన్‌కే ఈ సర్టిఫికేట్ వచ్చాక మొదటి టెండర్ దక్కిందన్నారు. ఈ విధానం వచ్చాక సింగరేణిలో ఆరు టెండర్లు కూడా ప్లస్ 7 పర్సంటేజ్ కు టెండర్లు వారి అనుయాయకులకు కట్టబెట్టారని ఆరోపించారు.కాంగ్రెస్ బొగ్గు స్కాంపై న్యాయస్థానాలకు సైతం వెళ్లి కొట్లాడుతామని చెప్పారు.కేబినెట్ దండుపాళ్యం ముఠా అంటే నా మీద పడ్డారని సింగరేణి టెండర్ల విషయంలో సీఎం, భట్టి, కోమటి రెడ్డి మధ్య వాటాల పంచాయతీ కాదా? అని ప్రశ్నించారు.

# వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ప్రవహిస్తే, ఇప్పుడు పొలాలకు నీళ్లు పారుతున్నాయి

పల్నాడులో ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఆయన అమరావతిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన చిన్న ఘర్షణకు రాజకీయ రంగు పులిమి, టీడీపీపై బురద చల్లేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో ఫ్యాక్షన్, అక్రమ మైనింగ్, దౌర్జన్యాలతో పల్నాడు ప్రాంతం వల్లకాడుగా మారిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గురజాల నియోజకవర్గంలోని మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన 300 మంది భయంతో ఊరు విడిచి పారిపోయారని గుర్తుచేశారు. ఒక్క పిన్నెల్లి గ్రామంలోనే జగన్ ఐదేళ్ల పాలనలో 12 మందిని హత్య చేశారని, వారిలో ఎస్సీ, బీసీలు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ కోసం తవ్విన గుంతల్లో పడి ఏడెనిమిది మంది చనిపోయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. బాధితులను పరామర్శించడానికి ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పల్నాడుకు వస్తే, ఆయనను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గతంలో ఊరు విడిచి వెళ్లిన వారంతా ధైర్యంగా తిరిగి గ్రామాలకు వస్తున్నారని గొట్టిపాటి తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక పల్నాడు రైతులకు సాగునీటి కష్టాలు తీర్చామని, పొలాలకు నీటిని అందిస్తున్నామని వివరించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలన్నదే చంద్రబాబు ఆశయమని అన్నారు. వైసీపీ కుట్రపూరిత, విధ్వంసకర రాజకీయాల వల్లే ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, అయినా వారికి బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. అక్రమ సంపాదనతో పుట్టిన పార్టీ వైసీపీ అని, తెలుగోడి ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించిందని ఆరోపించారు. గ్రామాల్లో జరిగే హత్యలకు రాజకీయ రంగు పులిమి, ఎవరు చనిపోతారా అని ఎదురుచూస్తూ లబ్ధి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొందని, దీనికి ఎవరు భంగం కలిగించినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై ఉక్కుపాదం మోపుతామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ లేని పల్నాడును నిర్మించి, ప్రతి రైతు కుటుంబంలో ఒక ఉద్యోగం కల్పించడమే తమ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి పునరుద్ఘాటించారు.సింగరేణి పాలక మండలి మాత్రమేనని, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. దేశంలోని ఇతర ప్రభుత్వరంగ సంస్థలు బొగ్గు బ్లాకుల కోసం ఏ నిబంధనలు విధించాయో అధ్యయనం చేసి.. తిరిగి టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. బొగ్గు కోసం నీచ కథనం' శీర్షికతో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ రాసిన వ్యాసంపై భట్టి స్పందించారు. ఈ మేరకు ప్రజాభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. "నైనీ కోల్ బ్లాక్ టెండర్లు పిలిచింది సింగరేణి సంస్థ, బోర్డు మాత్రమే. ఈ మాత్రం జ్ఞానం లేకుండా తోచింది రాయడం సరికాదు. టెండర్?లో సైట్? విజిట్? నిబంధన పెట్టారని రాశారు. ఆ ప్రాంతం క్లిష్టతరమైన పరిస్థితుల్లో ఉన్నందున.. స్థలాన్ని పరిశీలించి టెండర్లు వేయాలనేది నిబంధన. చాలా సంస్థల్లో ఈ నిబంధనలున్నాయి" అని భట్టివిక్రమార్క అన్నారు. తాను వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికో, అధికార హోదాను అనుభవించడానికో రాజకీయాల్లోకి రాలేదని, ప్రజాసేవ చేయడానికి, సమాజంలో మార్పు తేవాలన్న ప్రత్యేక లక్ష్యంతో వచ్చానని తెలిపారు.

# కలుషిత నీరు అందించేదే స్మార్ట్ సిటీనా?

బాధిత కుటుంబాలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కలిశారు.ఇండోర్ లో డ్రెయిన్ పైప్ పగిలి తాగునీటితో ఆ నీరు కలవడంతో పలువురు అనారోగ్యం పాలవడంతోపాటు కొందరు మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. బాంబే హాస్పిటల్ అనే ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలిసిన రాహుల్.. బాధితులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. 'భగీరథ్?పురాలో కలుషిత నీటి బాధితులను కలిశాను. చాలా మంది చనిపోగా, ఎంతో మంది ఆస్పత్రిపాలయ్యారు. దేశానికి స్మార్ట్ సిటీస్ ఇస్తామని హామీలు ఇచ్చారు. ఇదేనా ఆ కొత్త మోడల్? కనీసం తాగడానికి శుభ్రమైన నీరులు లేకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తారా?' అని రాహుల్ నిలదీశారు.ఇండోర్ లో శుభ్రమైన నీరు అందుబాటులో లేదని, కలుషిత నీరు తాగి ప్రజలు చనిపోయారని మండిపడ్డారు. ఇదే ఇక్కడి ప్రభుత్వం చూపిస్తున్న అర్బన్ మోడల్ అంటూ విమర్శించారు. ఇది కేవలం ఇండోర్?లోనే జరగడం లేదని, చాలా సిటీల్లో ఇలాగే జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాలని, బాధితులకు సరైన పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఈ ప్రాంతంలో శుభ్రమైన తాగునీరు లభించడం లేదన్న ఆయన.. ప్రతిపక్ష నేతగా వారి గొంతులు వినిపిచేందుకే వచ్చానని చెప్పారు. తాను బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సమయంలో రాహుల్ వెంట మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జీతూ పట్వారీ, రాష్ట్రంలో ప్రతిపక్ష నేత ఉమంగ్ సింఘార్ తదితరులు ఉన్నారు. పోలీసులు రాహుల్ కోసం ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. కాగా, కలుషిత నీటి వల్ల కనీసం 24 మంది చనిపోయారని స్థానికులు చెప్తున్నారు. అయితే మధ్యప్రదేశ్ హైకోర్టు ముందు రాష్ట్ర ప్రభుత్వం కేవలం 7 మరణాలే కలుషిత నీరు వల్ల జరిగాయని, మృతుల్లో ఐదు నెలల పసికందు కూడా ఉందని వెల్లడించింది. అదే సమయంలో ప్రభుత్వం నడిపే మహాత్మా గాంధీ మెమోరియల్ మెడికల్ కాలేజ్ వేసిన కమిటీ కలుషిత నీరు వల్ల 15 మంది మరణించినట్లు గుర్తించింది.

ప్రధాని మోదీ అన్నారు. ఎన్డీయే బిహార్‌లో 'జంగిల్ రాజ్'ను అంతం చేసిందని గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా సింగూర్‌లో, అస్సాం రాష్ట్రం కలియాబోర్?లో ఆదివారం నిర్వహించిన ర్యాలీల్లో మోదీ ప్రసంగించారు. "ఇండియా గేట్ ముందు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించింది బీజేపీ ప్రభుత్వమే. మొదటిసారిగా ఆజాద్? హింద్? ఫౌజ్? సేవలకు ఎర్రకోట వద్ద గౌరవం లభించింది. అండమాన్ నికోబార్ దీవుల్లోని ఒక ద్వీపానికి నేతాజీ పేరు పెట్టాం. మీరు ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పుడే బెంగాలీ భాషకు శాస్త్రీయ హోదా దక్కింది. బీజేపీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్లే దుర్గా పూజకు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా లభించింది. ఒక్క మోదీకి మాత్రమే బెంగాల్?పై ఇంత ప్రేమ ఉంది' అని ఆయన పేర్కొన్నారు. బెంగాల్?కు చెందిన రాజారామ్మోహన్? రాయ్?, ఈశ్వరచంద్ర విద్యాసాగర్?, స్వామి వివేకానంద వంటి మహనీయులను జాతీయ స్థాయిలో గౌరవించింది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలను బెంగాల్? ప్రజలకు అందకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. బెంగాల్? పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని తొలగించాలో, వద్దో చెప్పాలని ప్రజలను మోదీ కోరారు.

## కోడిపందాలు, పేకాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

మంప ఎస్ ఐ శ్రీనివాస్ హెచ్చరిక.








**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** గిరిజనులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఎటువంటి కోడి పందాలు, పేకాటలు వంటిని నిర్వహిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవటం తప్పదని మంప ఎస్ ఐ సిదరి శ్రీనివాస్ హెచ్చరించారు. కొయ్యూరు మండలం భూదరాళ్ళ తో పాటు ఆ పంచాయితీ పరిధిలో ఉన్న సాకులపాలెం, నూకరాజు తోట తదితర గ్రామాల్లో సోమవారం ఎస్ ఐ శ్రీనివాస్ బృందం పోలీసులు పర్యటించి ఆయా గ్రామాల్లో గిరిజనుల జీవిన పరిస్థితి, ఆర్థిక స్థితి గతులపై స్థానిక ప్రజలను అడిగితెలుసుకున్నారు. సాకులపాలెంలో గిరి రైతులతో సమావేశమైన ఎస్ ఐ మాట్లాడుతూ సంఘ వ్యతిరేకమైన వాటి జోలికి వెళ్లరాదని, పేకాట, కోడిపందాల జోలికి పోరాశన్నారు. గంజాయి పంటల సాగు వంటివి దూరంగా ఉండాలని అన్నారు. వాటి వలన కలిగే అనర్థాలు, నష్టాలతో పాటు అక్రమ కేసుల్లో ఇరుక్కోవడం తో కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి పూర్తిగా నాశనం చేసుకుంటున్నారని వారికి అవగాహన కల్పించారు. వాటికి ప్రత్యామ్నాయంగా లాభాలు వచ్చే అపరాల సాగు కు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల యువత జాగ్రత్త వహించాలని తెలిపారు. బుధరాళ్ళ లో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు చదువు, ఆట పాటలపట్ల ఆసక్తి కలిగేలా అవగాహన కల్పించాలని, ఆరోగ్య వంతమైన అహారాన్ని వేడి పదార్థాలను అందించాలని సూచించారు. ఈ ఎస్ ఐ తో పాటు ఏపీ ఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదు



**జి.మాడుగుల, జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని జీ.మడుగుల సర్కిల్ సిఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయి సాయిరాం పడాల్ హెచ్చరించారు. జి. మాడుగుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్?లో జి.మాడుగుల సర్కిల్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, ఎస్సై సాయిరాం పడాల్ తో పాటు పోలీస్ సిబ్బంది కలిసి స్థానిక జీప్, ఆటో డ్రైవర్లతో రోడ్డు భద్రత అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రవాణా నిబంధనలను కచ్చితంగా పాటించాలని డ్రైవర్లకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, అధిక లోడుతో ప్రయాణికులను ఎక్కించడం, మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్, అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, అలాగే తప్పనిసరి వాహన పత్రాలు కలిగి లేకపోవడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నాయని, డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులు సన్నగా ఉండటం, మలుపులు ఎక్కువగా ఉండటం వల్ల జాగ్రత్తలు మరింత అవసరమని తెలిపారు. ప్రయాణికుల భద్రతే ముఖ్యమని, కొద్దిపాటి లాభం కోసం నిబంధనలు ఉల్లంఘించవద్దని హితవు పలికారు. సమావేశం అనంతరం జీప్, ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించబోమని, సురక్షితంగా వాహనాలు నడుపుతామని పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు. ప్రజల ప్రాణాలను కాపాడడంలో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని, పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని సీఐ, ఎస్సైలు అన్నారు.

## శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో చెంచు గిరిజనులు చిరు వ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంక్ ద్వారా, రుణాలు ఇచ్చేలా కృషి చేస్తాం,ఐటిడిఏ పీవో వెంకట శివ ప్రసాద్ చెంచు గిరిజన మహిళలకు,హామీ



**శ్రీశైలం జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ఐ టి డి లో ప్రజా దర్బారు సందర్భంగా శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్, కు, మేకల బంద చెంచుగిరిజన, మహిళలు. టీటీడీఏ సెక్రెటరీ పిట్ట భ్రమరాంబ పార్వతి వారు, మాట్లాడుతూ ఐటీడీఏ పిఓ,కు వారి సమస్యలను వివరిస్తూ ప్రతి సంవత్సరము శ్రీశైలం పరిధిలో ఉన్న భీముడు కొలను,కైలాస ద్వారం దగ్గర మా చెంచు గిరిజన కుటుంబాలు దాదాపు 40, కుటుంబాల వారిని కొబ్బరి కాయల,వ్యాపారం చేసుకునేందుకు!శివరాత్రి,ఉగాది పండగ దినాలను పురస్కరించుకొని ఈ సందర్భంగా మా చెంచులు చిరు వ్యాపారాలు చేసుకునేందుకు, మా చెంచులందరికీ ఐటీడీఏ పరది, లో ఆర్థిక సహాయము, ద్వారా, ప్రతి చెంచు కుటుంబానికి 50,వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని,ఇవ్వాలని వారిని కోరడమైనది వారి సమస్యలపై స్పందించిన ఐటీడీఏ పిఓ, బ్యాంకుల ద్వారా మీరు అడిగిన ఆర్థిక సహాయాన్ని అందించేలా చూస్తామని ,చెంచులకు,హామీ ఇచ్చారు ఐటీడీఏ పీవో ను ఈ సందర్భంగా, ఐటిడిఏ పిఓ ను,కలిసిన వారిలో కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం మేకల బంద,ఈటీడీ ఏ,ప్రెసిడెంట్ గుండ్ల మల్లికార్జున. పోతమ్మ, వీరమ్మ వెంకటమ్మ, లక్ష్మీ,చెంచు గిరిజన మహిళలు ఇందులో,పాల్గొన్నారు,,,,,

## పారుమంచాల గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం

పారమంచాల గ్రామ సర్పంచ్ మాధవరం. ప్రకాశం ఆధ్వర్యంలో....



**నందికొట్కూరు జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** జూపాడు బంగ్లా మండలం పారుమంచాల గ్రామంలో గ్రామ సర్పంచ్ మాధవరం. ప్రకాశం ఆధ్వర్యంలో సోమవారం రోజు పశువుల వైద్య శాలలో పశువులకు ఉచితంగా మందులు త్రాపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఒక మహోన్నత్వమైన కార్యక్రమం నిర్వహిస్తుందని 19 నుంచి 31 వరకు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతులను కలిసి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజలకు అందిస్తుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పాడిపంటలు గ్రామీణ ప్రాంతాలలో పెరగాలంటే పశు సంపద పెంచుకోవాలని పశు వులలో వచ్చే వ్యాధులను అజాగ్రత్తగా చూసుకోకుండా ఎప్పటికప్పుడు పశువుల ఆరోగ్యం కేంద్రాన్నికి వచ్చిడాక్టర్ సలహాలు, సూచనలు తీసుకొని పశువులను జాగ్రత్తగా పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు టి నబిరసూల్, డాక్టర్ శ్రవణ్ కుమార్, గోపాలమిత్ర నాగరాజు, వెంకటేష్ యాదవ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి.. నాగమునిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన టిడిపి నాయకులు



**నందికొట్కూరు జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు నగరం లో సోమవారం డోన్, బేతంచర్లకు చెందిన టిడిపి నాయకులు కర్నూలు జిల్లా కోర్టు ఆవరణంలో ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగమునిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ గంజాయి. నాగమునికి కూటమి ప్రభుత్వం రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో అయన మరెన్నో గొప్ప పదవులను చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు అనిత, విజయలక్ష్మి, మధు కుమార్, అశోక్, నిసార్, విజయ్ కుమార్, బుజ్జి, గోపాల్, సురేంద్ర, అరుణ్, భాష తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏపీ ఈ డబ్ల్యు ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని మాట్లాడుతూ సన్మానం చేసిన నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు









**శ్రీశైలం జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణార్థం పంచ మఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

# ప్రజల రుణం తీర్చుకుంటాము : ప్రత్తిపాటి










చిలకలూరిపేటలో శాశ్వతంగా టీడీపీ జెండానే ఎగరాలి.

నాదెండ్ల మండలం సాతులూరులో ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, టీడీపీ నాయకుడు కోడెల శివరామ్ తో కలిసి స్వర్గీయ కోడెల శివప్రసాదరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** తమను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి తామెప్పుడూ ముందే ఉంటామని, వారి కష్టాలు తొలగించడానికి తాను, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు కాళ్లు అరిగేలా తిరుగుతున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నాదెండ్ల మండలం సాతులూరులో ఏర్పాటు చేసిన స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహాన్ని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, టీడీపీ నాయకులు కోడెల శివరామ్ లతో కలిసి ప్రత్తిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన కీలక ప్రసంగం చేశారు. పార్టీ గెలుపే ముఖ్యమని, ఆ విషయంలో ఎలాంటి బేధాభిప్రాయాలకు తావులేదని, ప్రజలకోసం, నియోజకవర్గ అభివృద్ధికోసం కృషి చేసే వారిని కాదని, ఇతరుల్ని గెలిపించాలన్న ఆలోచన చేయడం ఎవరికీ మంచిదికాదని ప్రత్తిపాటి హితవుపలికారు. ఒకసారి గెలవడం, ఓడటం ఇకపై ఉండకూడదని, చిలకలూరిపేట, నరసరావుపేట సహా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఎన్నికలో టీడీపీ జెండానే ఎగరాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. గ్రామాల్లో గ్రూపులు కట్టకుండా.. ఆధిపత్య భావాలు పెంచుకోకుండా అందరూ ఒక్కతాటిపై నిలిచి అభివృద్ధిపైనే దృష్టి పెట్టాలని, అదే అందరికీ మంచిదని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. పల్నాటి పులి, పేదల వైద్యుడు, ప్రజా నాయకుడిగా పేరుపొందిన దివంగత కోడెల శివప్రసాదరావు చేసిన అభివృద్ధి నేటికీ కళ్లముందు కనిపిస్తోందన్నారు. ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రతి శాఖను సమర్థవంతంగా నిర్వహించారని ప్రత్తిపాటి కొనియాడారు. కోడెల వారసుడు శివరామ్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రైతులు పశువుల్ని కూడా కుటుంబసభ్యుల్లానే ప్రేమిస్తారు : మంత్రి డోలా







ఒంగోలు గిత్తల పోషణ మన పూర్వీకులు అందించిన గొప్ప వరం : డోలా

ప్రత్తిపాటి పుల్లారావు మంత్రిగా ఉన్నప్పుడు పాడి పశుపోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపారు : డోలా

మహిళలు ఏమాత్రం బెరకు లేకుండా ఎడ్లను సాకుతున్న తీరు ముచ్చటగా ఉంది : డోలా

గత ప్రభుత్వం చదలవాడ పశుక్షేత్రాన్ని భ్రష్టుపట్టించింది : డోలా

డోలా బాలవీరాంజనేయస్వామి అందరినీ గౌరవించి, అభిమానించే అజాత శత్రువు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** ఒంగోలు గిత్తలకు ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులున్నాయని, వాటి పోషణ, పెంపకంపై బ్రెజిల్ దేశం ఎంతో ఆసక్తి కనబరుస్తోందని, తెలుగురాష్ట్రాల రైతులు పశువుల్ని కూడా తమ కుటుంబసభ్యుల్లానే చూస్తారని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేటలోని గోల్కొండ గార్డెన్స్ లో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు ఎడ్ల బలప్రదర్శనలో భాగంగా రెండోరోజు జరుగుతున్న పోటీలకు ప్రత్యేక అతిథిగా మంత్రి హాజరయ్యారు. స్థానిక శాసనసభ్యులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి తొలిరోజు పోటీల్లో గెలుపొందిన విజేతలైన ఎడ్ల యజమానులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందచేసిన డోలా.. అనంతరం రైతులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**ఒంగోలు గిత్తల పెంపకం పూర్వీకుల నుంచి లభించిన గొప్పవరం**

ఎడ్ల బలప్రదర్శన పోటీలంటే ఇష్టపడని తెలుగువారు ఉండరని, ఒంగోలు జాతి గిత్తల పెంపకం మన పూర్వీకుల నుంచి మనకు లభించిన గొప్పవరంగా భావించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి కూడా పశుపోషణ, ఎడ్ల పోటీలంటే ఆసక్తి అని, గతంలో ఆయన ఒంగోలు జాతి ఎడ్ల సంరక్షణ కోసమే ప్రత్యేకంగా ప్రకాశం జిల్లాలోని చదలవాడలో పశుక్షేత్రాన్ని ఏర్పాటు చేశారని బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. గత పాలకులు దాన్ని భ్రష్టుపట్టించారని, నేడు కూటమిప్రభుత్వం దాని పునరుద్ధరణకు పూనుకున్నట్టు మంత్రి చెప్పారు. గతంలో ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పాడిపశువుల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధపెట్టి, పాల ఉత్పత్తి పెంచారని డోలా పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం శ్రమిస్తుంటే, అది తట్టుకోలేని వారు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈసందర్భంగా పందేల్లో భాగంగా ఎడ్లను తోలుతున్న మహిళల్ని చూసి మంత్రి డోలా ఆశ్చర్యపోయారు. ఏ మాత్రం బెరుకు, భయం లేకుండా మహిళలు అంతపెద్ద ఎడ్లను సాకుతున్న తీరు చూస్తే ముచ్చటగా ఉందన్నారు.

**అందరినీ గౌరవించి, అభిమానించే నాయకుడు డోలా : ప్రత్తిపాటి**

ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో తోడుగా నిలిచే నాయకుడిగా డోలా బాలవీరాంజనేయస్వామికి మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, అందరినీ గౌరవించి, అభిమానించే వ్యక్తిగా, అజాత శత్రువుగా ఆయన్ని చెప్పకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలకు విచ్చేసిన మంత్రి డోలాను ఎడ్ల పందేల నిర్వాహకులు, కూటమి నాయకులతో కలిసి ప్రత్తిపాటి ఘనంగా సన్మానించారు. ఆయనకు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం, జ్ఞాపికను అందచేసి, శాలువాతో సత్కరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఓటమి ఎరుగని నాయకుడిగా డోలా నిలిచారని, ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టాక, సాంఘిక సంక్షేమ శాఖ పనితీరు ఎంతో మెరుగుపడిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎడ్ల పందాల నిర్వాహకులు, వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపొందిన ఎడ్ల జతల యజమానులకు బహుమతి ప్రధానం చేసిన ప్రత్తిపాటి





**చిలకలూరిపేట జనవరి 19( అఖండ భూమి న్యూస్):** మొదటి రోజు పాల పళ్ళ విభాగంలో జరిగిన పోటీలలో పాల్గొన్న 29 జతల ఎడ్లలో మొదటి 9 జతలకు బహుమతులు అందజేయడం జరిగింది. పోటీలలో పాల్గొన్న మిగిలిన 20 మంది ఎడ్ల జతల యజమానులకు కంసోలేషన్ బహుమతి పేరిట 5000 /- రూపాయల ప్రోత్సాహక బహుమతిని అందించడం జరిగింది.పోటీలలో పెదకూరపాడుకు చెందిన కన్నెదార రామ్ తేజ చౌదరి కి చెందిన ఎడ్లు 3,943 అడుగుల 7 అంగుళాలు దూరం బండను లాగి 25,000 రూపాయల ప్రథమ బహుమతిని గెలుపొందగా, బయ్యారం గ్రామానికి మరియు జె. పంగులూరు కు చెందిన తల్లపునేని సుధీర్ కు చెందిన ఎడ్ల జత 3900 అడుగులు బండను లాగి 20,000 రూపాయల ద్వితీయ బహుమతిని గెలుపొందగా, వినుకొండ కు చెందిన డాక్టర్ కాకాని వెంకట సురేంద్ర కు చెందిన ఎడ్ల జత 3873 అడుగుల 9 అంగుళాలు దూరం బండను లాగి 18000 రూపాయల తృతీయ బహుమతిని గెలుపొందగా, నందలూరు గ్రామానికి చెందిన చంద్ర వెంకటేశ్వర రావు కు చెందిన ఎడ్ల జత 3840 అడుగుల దూరం బండను లాగి 16000 రూపాయల 4 వ బహుమతిని గెలుపొందగా, కానూరు గ్రామానికి చెందిన దేవాభక్తుని చక్రవర్తి కి చెందిన ఎడ్ల జత 3730 అడుగుల 4 అంగుళాల దూరం బండను లాగి 14000 రూపాయల 5 వ బహుమతిని గెలుపొందగా, కోమటినేనివారి పాలెం గ్రామానికి చెందిన మండవ సూరిబాబు మరియు దినేష్ చౌదరి లకు చెందిన ఎడ్ల జత 3703 అడుగుల 8 అంగుళాల దూరం బండను లాగి 12000 రూపాయల 6 వ బహుమతిని గెలుపొందగా, రాజాంపల్లె గ్రామానికి చెందిన గోర్ల గోపాల్ కు చెందిన ఎడ్ల జత 3631 అడుగుల 6 అంగుళాల దూరం బండను లాగి 10000 రూపాయల 7 వ బహుమతిని గెలుపొందగా, అంచులవారి పాలెం గ్రామానికి చెందిన తోట ధనుంజయ నాయుడు కు చెందిన ఎడ్ల జత 3601అడుగుల 3అంగుళాలు దూరం బండను లాగి 8000 రూపాయల 8 వ బహుమతిని గెలుపొందగా, గోరంట్ల గ్రామానికి చెందిన పోరుమళ్ల శివ మార్కండేయలు కు చెందిన ఎడ్ల జత మరియు బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన బైరెడ్డి లక్ష్మీరెడ్డి కు చెందిన ఎడ్ల జత 3600 అడుగులు దూరం బండను లాగి సంయుక్త విజేతలుగా నిలిచి 6000 రూపాయల 9 వ బహుమతిని గెలుపొందడం జరిగింది. సంయుక్త విజేతలుగా నిలిచిన ఇరువురికి 6000 చొప్పున అందించడం జరిగింది.మొదటి రోజు జరిగిన పాల పళ్ళ విభాగానికి చెందిన ప్రైజ్ మనీ మొత్తాన్ని చిలకలూరిపేట కు చెందిన కావూరి రమేష్ బాబు అందించడం జరిగింది.పోటీలలో గెలుపొందిన ఎడ్ల యజమానులకు మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా ప్రైజ్ మనీ అందించడం జరిగింది.

# బ్రెజిల్ దేశ ఆర్థికస్థితిని మార్చిన ఏకైక పశుజాతి ఒంగోలు గిత్తలు : మంత్రి పార్థసారథి

ఎడ్ల పెంపకందారులకు ప్రభుత్వ తరపున ఆర్థికసాయం అందించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతాను : పార్థసారథి

రైతులకు ధాన్యం బకాయిలు ఎగ్గొట్టడమేనా జగన్ క్రెడిట్ : పార్థసారథి

కష్టనష్టాలతో బతికే రైతులకు ఆనందాన్నిచ్చేవి ఎడ్ల పందేలే : తెనాలి శ్రావణ్ కుమార్







**చిలకలూరిపేట జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** ఒంగోలు జాతి ఆంధ్రప్రదేశ్ కు గర్వకారణమైన పశుజాతి అని, బ్రెజిల్ దేశ ఆర్థిక పరిస్థితిని పూర్తిగా మార్చేసిన ఏకైక జాతి కూడా ఇదేనని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార ప్రసార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. చిలకలూరిపేటలోని గోల్కొండ గార్డెన్స్ లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో జరుగుతున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన రెండోరోజు పోటీలకు ప్రత్యేక అతిథులుగా మంత్రి పార్థసారథి, నరసరావుపేట, తాడికొండ శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, తెనాలి శ్రావణ్ కుమార్ లు హాజరయ్యారు. మంత్రి పార్థసారథి, ఎమెల్యేలు అరవిందబాబు, శ్రావణ్ కుమార్, ప్రత్తిపాటి సంయుక్తంగా ఎడ్ల పందేల్లో గెలుపొందిన ఎడ్ల యజమానులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యేలు అరవిందబాబు, శ్రావణ్ కుమార్లను ఎడ్లపందేల నిర్వాహకులు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం అతిథులు రైతులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**భారమైన ఖర్చుల వల్లే రైతులు పశుపోషణకు దూరమవుతున్నారు**

ఒంగోలు జాతి ఎడ్ల పోషణ ఆర్థిక భారమైనందునే వాటి పెంపకంపై రైతుల్లో ఆసక్తి సన్నగిల్లుతున్నాయని, ఈ జాతి సంతతిని పెంచి పోషిస్తే అన్నివిధాల రైతులకు ప్రయోజనకరమని పార్థసారథి తెలిపారు. ఒకప్పుడు గ్రామాల్లో భూమి, ఎడ్లు ఉన్నవారినే గౌరవంగా చూసేవారని, పెరిగిన సాంకేతిక పరిజ్ఞానానికి తోడు, ఎక్కువైన ఖర్చుల వల్ల పశు పోషణ నేడు రైతుకుటుంబాలకు భారంగా మారిందన్నారు. ప్రస్తుత కాలంలో కృత్రిమ ఎరువుల వాడకం కూడా పంటలకు, ఆరోగ్యానికి చేటుచేస్తోందని, ఇదివరకు పశువుల ఎరువుతోనే అధిక దిగుబడి సాధించేవారని ఆయన చెప్పారు. సంక్రాంతికి అందరూ కోడి పందేలు అంటుంటే, ప్రత్తిపాటి ఎడ్ల పందేలు నిర్వహించడం అందరూ అభినందించాల్సిన విషయమన్నారు.

**జగన్ కు రైతుల సమస్యలు. కష్టం తెలియవు గనుకే ధాన్యం సొమ్ము బకాయిలు పెట్టాడు**

రాష్ట్రాన్ని ఆరోగ్య, సంతోష, ఆదాయ ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యసాధనలో ఇలాంటి పోటీలు కూడా ఒక భాగమని పార్థసారథి అభిప్రాయపడ్డారు. రైతులకు ఎన్ని సమస్యలుంటాయో, వారి కష్టం ఏమిటో తెలియదు గనుకే గత పాలకులు వారిని ఇబ్బందులకు గురిచేశారని పార్థసారథి తెలిపారు. ధాన్యం బకాయిలు చెల్లించకుండా రైతుల్ని ఇబ్బంది పెట్టడం ఏ విధమైన నాయకత్వమో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. రైతులకు రూ.1600 కోట్ల ధాన్యం బకాయిలు ఎగ్గొట్టడమేనా జగన్ క్రెడిట్.. అని పార్థసారథి ప్రశ్నించారు. కూటమిప్రభుత్వం వచ్చాకే రైతు కుటుంబాల్లో నిజమైన సంక్రాంతి, సంతోషం చూస్తున్నామన్నారు. ఎడ్లు పెంచేవారికి ప్రభుత్వం నుంచి కూడా కొంత ఆర్థికసాయం అందించి రైతుల్ని ప్రోత్సహించాలనే నిర్ణయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నట్టు పార్థసారథి స్పష్టంచేశారు. వ్యవసాయంలో యాంత్రీకరణ ఎక్కువయ్యాక ఎడ్లపెంపకం తగ్గిపోయినప్పటికీ, వాటి ఉనికిని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

**ఒంగోలు జాతి ఎడ్ల పెంపకం సామాన్య విషయం కాదు : శ్రావణ్ కుమార్**

ఎన్నికష్టనష్టాలు..సమస్యలున్నప్పటికీ, వ్యవసాయాన్ని వదిలిపెట్టకుండా జీవించే రైతులకు ఎడ్ల పందేల్లాంటి చిన్నచిన్న ఆనందాలే ఎంతో సంతోషాన్ని ఇస్తాయని శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఒంగోలు జాతి ఎడ్ల పెంపకం సామాన్యవిషయం కాదని, వాటిపై ఎంతో ప్రేమ, అభిమానం, శ్రద్ధ ఉంటేనే అది సాధ్యమన్నారు. ప్రభుత్వం నుంచి ఎడ్ల పెంపకం దారులకు మద్దతు లభించాలన్న మంత్రి పార్థసారథి నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, వారితో పాటు ఈ విషయంపై ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు తానూ సిద్ధమేనని శ్రావణ్ కుమార్ స్పష్టంచేశారు. ఎడ్ల పందేల నిర్వహణపై మాజీమంత్రి ప్రత్తిపాటికి విశేష అనుభవముందని, అది ఇప్పుడు జరుగుతున్న పందేల్లో స్పష్టంగా కనిపిస్తోందని శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎడ్ల పందాల నిర్వాహకులు, వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటిన యుగపురుషుడు ఎన్టీఆర్ : ప్రత్తిపాటి







లావు శ్రీ కృష్ణ దేవరాయలు..

తూబాడు గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకులు..

**చిలకలూరిపేట జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** తెలుగు జాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యుగ పురుషుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు అని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు అన్నారు, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతినీ పురస్కరించుకొని నియోజకవర్గంలోనీ నాదెండ్ల మండలం తూబాడు గ్రామంలో గ్రామ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ముందుగా మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు, నరసరావు పేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ గ్రామ పార్టీ అధ్యక్షులు యాసిన్ గారు ,

**దగ్గుమల్లి సాంబశివరావు నాయకత్వంలో గ్రామ నాయకులు**

ఐకమత్యంగా ఉండండి ఐక్యమత్యంగా ఉంటే ఎదుటి పార్టీ వారు నామినేషన్ కూడా వేయరని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తూబాడు గ్రామం గెలుస్తున్నాం కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉండబోతుందని అన్నారు.తెలుగువారి ఆత్మ గౌరవ నినాదం తో బడుగు బలహీన మైనార్టీ వర్గాలు, అభ్యున్నతి కోసం వారి బాగోగుల కోసం వారి ఉన్నతి కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం 1982 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి రాష్ట్ర దశా దిశను మార్చిన గొప్ప నాయకుడు ఎన్టీ రామారావు అని అన్నారు. ఆయన ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు పాలనలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండేలా చేశారని అటువంటి మహా నాయకుడు భౌతికంగా లేకపోయినా అతను చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.నేడు ఎన్టీఆర్ వర్ధంతినీ పురస్కరించుకొని

**జాతీయ స్థాయి ఎడ్ల పందేల పోటీలను ప్రారంభించటం జరిగింది.**

నేటి నుండి మనకు కాబోయే నాయకుడు లోకేష్ గారి పుట్టినరోజు 23వతేది వరకు ఎడ్ల పందేలు వైభవంగా నిర్వహించటం జరుగుతుందని అన్నారు,ఎన్టీఆర్ ఆశయాలు ,సిద్ధాంతాలకు అనుగుణంగా అందరూ ఐకమత్యంగా ఉండాలని వారు కోరారు ,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మానం వెంకటేశ్వర్లు, నెల్లూరి సదాశివరావు , మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా.బండారుపల్లి సత్యనారాయణ , జవ్వాజి మదన్ , మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం

ఈ వారం దాత జీను పెద్ద రాంబాబు గారి మనవడు సాయి కార్తీక్ శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 19 అఖండ భూమి ప్రతినిధి**: స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత పెద్ద రాంబాబు మనవడు, జీను వెంకటేష్ రాఘవీ దంపతుల కుమారుడు సాయి కార్తీక్ శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ధాత సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం రావులమ్మ అమ్మవారి ఆలయ ధర్మకర్త జీను పెద్ద రాంబాబు మనవడు సాయి కార్తీక్ శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని తొందరలోనే గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ వద్ద ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, పీలమహేష్, బద్ది సురేష్, జీను సోంబాబు, నలమాటి ఆనంద్, తుమ్మల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## దాట్ల సుబ్బరాజు కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నెహ్రూ మణి దంపతులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దాట్ల సుబ్బరాజు ఇటీవలే గుండెపోటుతో మరణించారు. సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు సుబ్బరాజు కుమారుడు భార్యను కుటుంబాన్ని పరామర్శించి సుబ్బరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతులు అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, రామవరం మాజీ సర్పంచ్ మండపాక చిన్న, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మండపాక వెంకటేశ్వరరావు (మణికంఠ) టిడిపి యువనేత మండపాక శ్రీ బాబు, జనసేన జగ్గంపేట మండల యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, కిర్లంపూడి జనసేన పార్టీ అధ్యక్షులు ఉలిసి ఐ రాజు, జగ్గంపేట మండల టిడిపి కార్యదర్శి మండపాక పాపారావు, అడబాల సత్యనారాయణ, సుబ్బరాజు కుటుంబ సభ్యులు దాట్ల రమేష్, దాట్ల సతీష్, దాట్ల గోపిరాజు, మంతెన శ్రీహర్ష, మంతెన సంకుబాబు, దంతులూరి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరుపుల తమ్మయ్య బాబు దశదినకర్మ లో పాల్గొన్న ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ దంపతులు






**కాకినాడ జిల్లా జగ్గంపేట, ఏలేశ్వరం జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన మాజీ ఇంచార్జ్, ఏలేశ్వరం మండలం మాజీ ఎంపీపీ వరుపుల తమ్మయ్య బాబు దశదినకర్మ సోమవారం లింగంపర్తి లోని ఆయన స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, కాకినాడ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ తుమ్మల బాబు హాజరై తమ్మయ్య బాబు చిత్రపటానికి నివాళులర్పించి తమ్మయ్య బాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండలం టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెద్దబాబు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## డి.ఫారం భూములు లబ్దిదారులకు ఇప్పించాలని వినతి.



**ఆలమూరు, జనవరి 19(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 501 నుండి 520 వరకు సుమారు 171 మంది షెడ్యూల్ కులాలకు చెందిన పేద రైతులకు 1977 లో ప్రభుత్వం ఇచ్చిన డి.ఫారం భూముల పట్టాలను కౌలు రైతుల నుంచి స్వాధీనం చేసుకుని, తిరిగి ఇప్పించాలని లబ్ధిదారులు డిమాండ్? చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన బాధిత రైతులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ సెల్ లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పేద రైతులకు ఇచ్చిన డి.పట్టా భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందేవారన్నారు. అయితే కొంతకాలంగా పంట దిగుబడులు తగ్గడంలో పేద రైతులు తమ భూములను స్థానిక కొమరాజులంక రైతులకు కౌలుకి ఇచ్చి జీవనోపాధి కోసం పనులు వెతుక్కుంటూ వలస పోవడం జరిగిందన్నారు. తరువాత పేద రైతులు గ్రామాలకు తిరిగి వచ్చి ఏళ్ల తరబడి తమ భూములను అప్పగించాలని కౌలు రైతులను అడుగుతుంటే ఇవ్వకపోగా, తెల్ల కాగితాలపై సంతకాలు,వేలిముద్రలు వేయించుకుని దౌర్జన్యం చేస్తున్నారన్నారు. అలాగే పంట భూముల్లోకి వెళుతుంటే అడ్డుకుంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్ వారికి, రెవెన్యూ సిబ్బందికి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ వారికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేదని కావున బాధితులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు యళ్ల విష్ణువర్ధన్ రాజు, నేతల రాజారావు, గూటం గంగరాజు, దాసరి దాసు, దిడ్డి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## జొన్నాడలో ఘనంగా వేమన జయంతి వేడుకలు.



**ఆలమూరు, జనవరి 19(అఖండ భూమి న్యూస్):** భాషలో, భావంలో ప్రజలకు సాహిత్యాన్ని చేరువ చేసిన ఘనత యోగి వేమనదని జొన్నాడ రెడ్డి వేమన సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మేడపాటి రామారెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు కొనియాడారు. వారి ఆధ్వర్యంలో ఆలమూరు మండలంలోని జొన్నాడలో సోమవారం వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా యోగి వేమన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమన పద్యం ఒకటైనా రాని తెలుగువారు ఉండరని, తెలుగు జాతి ఉన్నంతకాలం వేమన పద్యాలు ప్రజల నాలుకలపై నిలిచే ఉంటాయన్నారు. అలాగే తెలుగు నేలపై నడయాడిన వేమన తెలుగు సాహిత్యానికి ఒక కొండగుర్తుగా నిలుస్తారని సమాజంలోని అన్ని అసమానతలు పోయి మనుషులు మానవీయంగా ఎదగాలని వేమన కోరారని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి అప్పారెడ్డి, ద్వారంపూడి నాగేంద్ర సత్యనారయణ రెడ్డి(దొరబాబు), తాడి శ్రీనివాస రెడ్డి, సర్పంచ్ కట్ట శ్రీనివాస్,ఉపసర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి, నల్లమిల్లి రామారెడ్డి, తాడి వెంకన్నబాబు, కర్రి గంగిరెడ్డి, ద్వారంపూడి సతీష్ రెడ్డి, మల్లిడి సూర్రెడ్డి, వెలగల మౌళి ప్రకాష్ రెడ్డి, నల్లమిల్లి జ్యోతిరెడ్డి, గొలుగూరి బుచ్చిరెడ్డి, తమనంపూడి ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి



# నాతవరంలో కుంతీదేవి అమ్మవారి సరే ఊరేగింపు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో దళితుల ఆరాధ్య దైవమైన కుంతీదేవి అమ్మవారిని గత రెండు నెలల క్రితం దుబ్బును తీసి అమ్మవారిని నాతవరం ఎస్సీ కాలనీలో గల గొంతల వద్ద అమ్మవారిని ఉంచి ప్రతిరోజు దీప ధూప నైవేద్యములు అమ్మవారికి సమర్పించి రాత్రి వేళలో సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టి అనంతరం అమ్మవారి తీర్థ మహోత్సవములు ఆదివారం సోమవారం నిర్వహించి సోమవారం ఉదయం 10 గంటలకు పైడిరాజు ఊరేగింపుతో గుంతల మధ్యకు వచ్చి కుంతిదేవి అమ్మవారి వద్ద ఉంచి భక్తులు దర్శనార్థం కొంత సమయం ఉంచగా గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు అమ్మవారి కి మొక్కులు చెల్లించుకుని అమ్మవారి ఆశీస్సులు పొంది అమ్మవారి ప్రసాదం స్వీకరించడం జరిగింది అనంతరం కుంతీదేవి అమ్మవారిని పైడిరాజుని సారితో భక్తులు ఊరేగింపు నాతవరం గ్రామ పరిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు చిడతలు, కోలాటములు భజనలతో అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కరక అప్పలరాజు నాతవరం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు ఇటం శెట్టి సీతారామమూర్తి శెట్టి నానాజీ శెట్టి లావ శెట్టి రత్నం శెట్టి గోపి చింతకాయల సత్యనారాయణ పోలిరెడ్డి చిన్నరాజు రెడ్డి వరహాల బాబు చెక్క జోగిరాజు మార్తి నారాయణమూర్తి మల్ల రాంబాబు లంక రాంబాబు ఈరుడి సత్యనారాయణ గోము తాతబాబు ఈరుడి మరినీయ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించండి ప్రాణ రక్షణ పొందండి

ఎంవిఐ శ్రీనివాసరావు



**శంఖవరం జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** శంకవరం ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని తద్వారా ప్రాణ రక్షణ పొందవచ్చని శంకవరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలు సందర్భంగా జాతీయ రహదారిపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు కారు నడిపే వారికి రిఫరల్ స్కూల్ విద్యార్థులచే అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం వి ఐ శ్రీనివాస్ రోడ్డు సేఫ్టీ అధికారిని బి కాంతం పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కారు సీటు బెల్టు తప్పనిసరి, తొందరపాటు వద్దని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి నడపవలెనని తెలిపారు. కుటుంబ క్షేమాన్ని ప్రతి ఒక్కరు గులాబీ పూలతో గుర్తు చేస్తూ హెల్మెట్ ధరించి వారికి కూల్ డ్రింక్స్ తో అభినందించి, వాహనదారుడితోపాటు వెనుక కూర్చొనే వారు సైతం హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించి , అంతే కాకుండా స్కూల్ విద్యార్థులలో తల్లి తండ్రులను బంధువులను స్నేహితులను నియమాలు పాటించాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రిఫరల్ డైరక్టర్.రవీంద్ర సిబ్బంది పాల్గొన్నారు

# మొల్లేరు గ్రామంలో మాజీ ఎంపిటిసి రాజారావు కుటుంబానికి వైఎసవర్సిపి నేతల పరామర్శ



**గోకవరం, జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా గంగవరం మండలం పరిధిలో గల తెలిపిన వివరాల ప్రకారం, గంగవరం మండలం మొల్లేరు గ్రామానికి చెందిన వైఎసచవతీతీచర్సిపి పార్టీ మాజీ ఎంపిటిసి బలిజ రాజారావు మృతి పట్ల పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రాజారావు అకాల మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటని నేతలు పేర్కొన్నారు. రాజారావు మరణానంతరం ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం చెప్పారు. పార్టీ అన్ని వేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వైఎసచవతీతీచర్సిపి మొల్లేరు పార్టీ అధ్యక్షుడు ఎజ్జు వెంకటేశ్వరరావు, మొల్లేరు వైఎస్ ఎంపిపి కొటికలపూడి రామ తులసి, వైస్ ఎంపిపి గంగ దేవి, మొల్లేరు పంచాయతీ సర్పంచ్ కుంజం లక్ష్మీ పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు కళ్లెం ప్రభాకర్, ఏడుకొండలు, మేడిశెట్టి శ్రీను, తలారి పాపారావు, చిట్టిబాబు, పార్ల నాగేశ్వరరావు, ముత్యం అర్జున్, గజ్జి సూరిబాబు, రామకృష్ణ, బొట్ట వీరబాబు, బోధ సత్తిబాబు, సిహెచ్ గోపాల్, సిహెచ్ జగదీష్, తోట వీరబాబు, ఈపి సతీష్, కొటికలపూడి వీరబాబు, ప్రభ తలారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైఎసచవతీతీచర్సిపి కార్యకర్తలు హాజరై రాజారావు కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. రాజారావు ప్రజాసేవకు ఎల్లప్పుడూ గుర్తుండిపోతారని నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రభుత్వం కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**పత్తికొండ జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** రైతుల పండించిన కంది పంటకు మద్ద తు ధరగా 8 వేలరూపాయలతో నాఫీడ్ ద్వారా కందులు కొనుగోలు కేంద్రాన్ని ఎ మ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్,జిల్లా స హకార మార్కెట్ సొసైటీ లిమిటెడ్ చైర్మ న్ నాగేశ్వరరావు యాదవ్,పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ నబి సాహెబ్, ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కందులు మార్కెట్ కు తెచ్చే ముందు కందులలో 12% తేమ ఉండే విధంగా చూసుకొని తీసుకురావాలని తెలిపారు.పత్తికొండ నియోజకవర్గం ఐ దు మండలాలలో కందులు కొనుగోలు చేసేందుకు ఏడు సెంటర్లు ఏర్పాటు చే యడం జరిగిందని తెలిపారు.తుగ్గలి మండలంలో రాతన గ్రామాలలో మరో రెండు సెంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. దళారులు దగ్గరకు వెళ్లి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లలో రైతులు కందులు అమ్ముకో వాలన్నారు.రైతులు క్వాలిటీ కందులు తెచ్చే విధంగా అధికారులు సూచనలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగు యువత అధికార ప్రతి నిధి బత్తిన లోకనాథ్,టిడిపి నాయకు లు లక్ష్మీనారాయణ,వెంకటపతి,మనో హర్ చౌదరి,మాదాసి మాదారి కురవ ని యోజకవర్గ అధ్యక్షులు బ్రహ్మయ్య,జి ల్లా అధికారులు నాయకులు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వాన్ని విస్మరిస్తే సహించేది లేదు.బిజెపి



**పత్తికొండ జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ వ్యవసాయ మార్కెట్లో కందు లు కొనుగోలు చేసే కార్యక్రమానికి స్థాని క బిజెపి నాయకులను ఆహ్వానించ లే దని సోమవారం స్థానిక అధికారులపై బిజెపి కిషన్ మోర్చానాయకులు సీసీ రంగన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల కు సరైన గిట్టుబాటు ధర అందించేందు కు కేంద్ర ప్రభుత్వం కందులు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటే ప్రారం భోత్సవానికి పిలవకపోవడం ఏమిటని ప్రశ్నించారు.రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం ఉందని అనే విషయాన్ని అధికారు లు మర్చిపోయారని నిలదీశారు.సం బంధిత అధికారులు మరొకసారి ఇలా జరగకుండా చూసుకుంటామని అధి కారులు తెలిపారు

# తాటాకు చప్పుళ్ళకు భయపడం.

త్రిపురాంతకం మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి.




**త్రిపురాంతకం జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం లో వైయస్సార్ పార్టీ శాసనసభ్యులు చంద్రశేఖర్ ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. త్రిపురాంతకం మండల కన్వీనర్ సింగారెడ్డి పోల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మన ఎర్రగొండపాలెం ఇంచార్జి గూడూరు ఎరిక్సన్ బాబు అవాకులు చవాకులు పేలుతున్నారు మీకు ప్రభుత్వం ఇచ్చింది ప్రజలకు మంచి చేయమని ఇసుకలో మద్యంలో దోచుకోమని కాదు. మీకు దమ్ము ధైర్యం ఉంటే ప్రజల ముందుకు రండి మా నాయకుడు ఏం చేశారు మీ నాయకుడు ఏం చేశారు తేల్చుకుందాం. అంతేగాని నీ తాటాకు చప్పుళ్ళకు ఎవరు భయపడేది లేదు అంటూ ప్రెస్ మీట్ లో మాట్లాడారు.

# పుదుచ్చేరి శాసనసభ 10వ స్పీకర్? కామిశెట్టి పరశురామ

వరప్రసాదరావు నాయుడు 37 వ వర్ధంతి..



**యానం జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** పుదుచేరి మాజీ స్పీకర్ కీ:శే:కామిశెట్టి పర శురామ వరప్రసాద రావు నాయుడు 37 వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూల మాల లువేసి నివాళులర్పిం చిన ప్రాంతీయ పరిపా లనాధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముఖ సుందరం, కామిశెట్టి కుటుంబ సభ్యులు,నాయకులు, కాకి నాగేశ్వరరావు, కొల్లు ప్రసాద్, మట్టపర్తి శ్రీను,ఎ.ఎస్ రాజు, జిల్లెళ్ల చిరంజీవి, తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులుమాట్లాడుతూ కామిశెట్టి పరశురామ వరప్రసాదరావు నాయుడు బడుగు- బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అన్ని కుల- మతాలను కలుపుకుని నడిచిన సమన్వయ శీలియని,అధికారం ఉన్నా అహంకారం లేని మకుటంలేని మహానాయకుడని, పదవుల కోసం రాజకీయాలు చేయని మహానాయకుడని, రాజకీయ జీవితంలో ఎన్నడూ ఓటమి ఎరుగని అపూర్వ నాయకుడని 1965 నుండి 1980 వరకు పుదుచ్చేరి శాసనసభ స్పీకర్?గా సేవలందించి ప్రజాభిమానాన్ని గౌరవాన్ని హోదాను పొందిన వ్యక్తిగా 1963-- 1964, 1972--1974,1985-- 1989 కాలాల్లో స్పీకర్?గా శాసనసభ సభ్యుడిగా ఆయన చివరి శ్వాసవరకూ ప్రజాసేవకే అంకితమై జీవితం గడిపారని, పుదుచ్చేరి భారతదేశంలో విలీనమైన అనంతరం ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం 1964లో జరిగిన తొలి ఎన్నికల నుంచే తానుజీవించి ఉన్నంత వరకూ ఎలాంటి విరామం లేకుండా వరుసగా ఎన్నికల్లో పోటీచేసి గెలిచిన నాయకుడని, ఎక్కువసార్లు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ రెండుసార్లు డిప్యూటీ స్పీకర్?గా బాధ్యతలు నిర్వహించారని 1985 ఎన్నికల అనంతరం పుదుచ్చేరి శాసనసభకు 10వ స్పీకర్?గా నియమితులయ్యారని 1989 వరకు పుదుచ్చేరి శాసనసభ చరిత్రలో అత్యధిక కాలం శాసనసభ సభ్యుడిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందని, యానాం నియోజకవర్గాన్ని ఎలాంటి రాజకీయ సవాళ్లకూ తలవంచకుండా తన విశ్వాసబలంతో ఎదురులేకుండా విజయం సాధించిన మహోన్నత వ్యక్తిగా తన నియోజకవర్గంగా మార్చుకున్న అసాధారణ నాయకుడని అతని సేవలను గుర్తుగా యానాం నియోజకవర్గంలోని ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆయన పేరును నామకరణం చేయడం జరిగిందని కామిశెట్టి పరశురామ వరప్రసాదరావు నాయుడు రాజకీయాల కోసం ప్రజలను కాదు ప్రజల కోసమే రాజకీయాలను చేసిన ప్రజానేత కామిశెట్టి పరశురామ వరప్రసాదరావు నాయుడని, ఆయన పదవిలో ఉండగానే1989 జనవరి 19న మరణించారని ఈ సందర్భంగా తెలిపారు.

# అంబేద్కర్, జగ్జీవన్ రామ్ భవనాల నిర్మాణానికి కలెక్టర్ కృతిక శుక్ల కీలక ఆదేశాలు

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ

జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల కి ప్రత్యేక కృతజ్ఞతలు

**చిలకలూరిపేట జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట టౌన్ మరియు మండల పరిధిలో సామాజిక చైతన్య ప్రతీకలైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనాల నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఈ భవనాల కోసం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ అందించిన వినతిపై పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల సానుకూలంగా స్పందించారు.

**కలెక్టర్ కృతిక శుక్ల కార్యాలయం నుండి ఆదేశాలు**

అడపా మోహన్ మాదిగ పెట్టుకున్న అర్జీని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఈ విషయంపై తక్షణమే నివేదిక సమర్పించాలని మరియు తదుపరి చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కి లేఖను పంపారు. నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో అనువైన ఒక ఎకరం స్థలాన్ని గుర్తించి, భవన నిర్మాణ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

**అడపా మోహన్ మాదిగ కృతజ్ఞతలు...**



దళితుల మరియు అణగారిన వర్గాల ఆశాజ్యోతులైన మహనీయుల పేరిట భవన నిర్మాణానికి చొరవ చూపినందుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవనాలు పూర్తయితే సామాజిక కార్యక్రమాలకు, విద్యార్థుల చైతన్యానికి మరియు దళిత వర్గాల ఆత్మీయ సమావేశాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**త్వరలోనే స్థల సేకరణ....**

జిల్లా యంత్రాంగం నుంచి ఆదేశాలు రావడంతో సోషల్ వెల్ఫేర్ అధికారులు స్థల సేకరణ వేటలో పడ్డారు. నరసరావుపేట టౌన్ లేదా మండలం పరిధిలో ప్రభుత్వ భూమిని గుర్తించి, త్వరలోనే కలెక్టర్?కు నివేదిక అందించనున్నారు. ఈ పరిణామంతో అడపా మోహన్ మాదిగ నేతృత్వంలో చేస్తున్న పోరాటం ఒక కొలిక్కి వచ్చినట్లయిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రత్యేక ఉచిత పశు వైద్య శిబిరాలతో వ్యాధి నిరోధక టీకాలు



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** రానున్న సీజన్ కు ముందుగా పశువులు, గొర్రెలు, మేకలకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు కోసం ప్రభుత్వం ప్రత్యేక పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్టు కొయ్యూరు మండల ప్రధాన పశు వైద్యాధికారి కే. రాజేష్ తెలిపారు. ఈ మేరకు తొలి రోజు సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మర్రివాడ,దొడ్డవరం,సరభాన్నపాలెం, తదితర గ్రామాల్లో ఈ ఉచిత పశు వైద్య శిబిరాలను వేర్పాటు చేసి పరీక్షలు చేసి మందుల పంపిణీ చేసినట్టు డాక్టర్ రాజేష్ తెలిపారు.ఈ ఆరోగ్య శిబిరాల్లో సంతానలేమి సమస్య ఉన్న పశువులకు చికిత్స పెద్ద పదువులకు దూడలు మరియు గొర్రెలు, మేకలు నులిపురుగుల నివారణ మందులు, టీకాలు వేస్తామని ఆయన తెలిపారు. పశువుల యజమానులు ఈ నెల 19 నుంచి 31 వరకు గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి కే రాజేష్ తెలిపారు. తొలి రోజు 19 పశువులు, 36 పెద్ద పశువులకు, నట్టల నివారణ మందులు వేసినట్టు తెలిపారు.163 కోళ్ళు కు ముందస్తు వ్యాక్సిన్ వేయగా పలు ప్రాంతాల్లో గేదెలు పరిశీలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సరభాన్నపాలెం వైస్ ప్రసిడెంట్ సంపరీ త్రిమూర్తులు, జెవి ఓ ఆశాజ్యోతి, వెటనరీ అసిస్టెంట్ శ్రీనివాస్ మరియూ సిబ్బంది పాల్గొన్నారు.

# గౌరీ శంకరుల వార్షికోత్సవానికి 25 వేల రూపాయలు విరాళం అందజేసిన మురళీ కృష్ణంరాజు





**ప్రత్తిపాడు జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** ధర్మవరం గ్రామంలో శ్రీ గౌరీ శంకరుల 89వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమానికి 25 వేల రూపాయలు విరాళాలు శ్రీ గౌరీ శంకరుల కమిటీకు అందజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు బలిజి వీర్రాజు కంటపరెడ్డి వీర్రాజు జనపరెడ్డి ముసలయ్య చెన్నాడ రాజు దండ చిన్నారావు మట్ట లక్ష్మణరావు మంతెన రమణ పిట్టి లోవరాజు గరగ లోవరాజు ఇనుపకుర్తి వీరబాబు మట్ట లోవరాజు జువ్వల శివ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# గుంతలమ్మ అమ్మవారిని దర్శించుకున్న గ్రామ ఉపసర్పంచ్ కరక అప్పలరాజు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో గల దళితవాడలో పూర్వం నుండి ఆరాధ్యదైయంగా కొలుస్తున్న కుంతి దేవి అమ్మవారు సారి ఊరేగింపులో సోమవారం నాతవరం గ్రామ ఉపసర్పంచ్ అప్పలరాజు పాల్గొని అమ్మవారి కి పూజలు అభిషేకములు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొంది అనంతరం అమ్మవారి సారి ఊరేగింపులో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో దళిత కాలనీ పెద్దలు చెక్క జోగిరాజు మార్తి నారాయణమూర్తి గోము తాతబాబు మారుతి కొండబాబు ముల్ల రాంబాబు లంక సూరిబాబు ఈరుడి సత్యనారాయణ ఉర్ల ఏసుబాబు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఆహ్వాన పత్రిక అందజేసిన మార్కండేయ ఆలయ ప్రతినిధులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** మార్కండేయ జయంతి 21న బుధవారం నిర్వహిస్తున్నందున కార్యక్రమాలకు హాజరు కావాలని కోరుతూ దోమకొండలో సోమవారం సీనియర్ జర్నలిస్టులు పిన్నం రామచంద్రం, ముదాం శివశంకర్ లకి మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ సమక్షంలో మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షుడు మేక నాగరాజు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఐరెని రాజేందర్, బొమ్మెర గంగాధర్, అందే గణేష్ పాల్గొన్నారు.

# దోమ పరమేశ్వర్ కు సేవారత్న అవార్డు



**మహబూబ్ నగర్, జనవరి 18 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుడు, సమాజ సేవకుడు, సామాజిక వేత్త దోమ పరమేశ్వర్ కి ప్రతిష్ఠాత్మకమైన సేవారత్న అవార్డు లభించింది. తెలంగాణ సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఉద్యమకారుడిగా, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిత్యం సేవలందిస్తున్న వ్యక్తిగా ఆయనకు ఈ గౌరవం దక్కింది. హైదరాబాద్?లోని టూరిజం ప్లాజా హోటల్?లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ బాబు జగ్జీవన్ రామ్--అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇటుక రాజు గారి చేతుల మీదుగా దోమ పరమేశ్వర్ కి సేవారత్న అవార్డు అందజేశారు. సేవే తన మతమని, ప్రజల కష్టాలే తన కులమని భావిస్తూ సమాజ హితార్థం కోసం నిరంతరం పరితపిస్తున్న దోమ పరమేశ్వర్ సేవలు అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ పరిష్కార మార్గాలను చూపుతున్న నిజమైన ప్రజా నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిర్సనోళ్ల బాలరాజు, వెంకట్రాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న తండ్రికొడుకులు

గుండె ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తం అందజేత

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ లోని ప్రైవేటు వైద్యశాలలో గుండె ఆపరేషన్ నిమిత్తమై బొల్లినేని రాజగోపాల్ నాయుడు విశ్రాంత ఐఏఎస్ అధికారి,ఐఐటి రాయచూర్ మరియు గోవా చైర్ పర్సన్ కు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం అని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర ఐపిఎస్ సూచనల మేరకు కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి,స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,వారి కుమారుడు పుట్ల కృతిక్ లు ఈ రోజు రక్త దానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఒక ప్రక్క పోలీస్ శాఖలో విధులను నిర్వహిస్తూనే సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరాలు,తల సేమియా చిన్నారుల కోసం అవగాహన కార్యక్రమాలు, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,పుట్ల కృతిక్ లకు అభినందనలు తెలిపారు.

# నవాబుపేటలో మణికంఠ బైక్ మెకానిక్ సర్వీస్ సెంటర్ ఘన ప్రారంభం



**నవాబుపేట. జనవరి 19.( అఖండ భూమి న్యూస్ ):** నవాబుపేట మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు ఆధునిక సదుపాయాలతో సేవలు అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ బైక్ మెకానిక్ సర్వీస్ సెంటర్ ను గ్రామ సర్పంచ్ గీతా రాణి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం సమాజాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. గ్రామస్థులకు రోజువారీ అవసరమైన ద్విచక్ర వాహనాల మరమ్మతు సేవలు ఇకపై స్థానికంగానే లభించనున్నాయని, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సమయం, ఖర్చు ఆదా అవుతుందని ఆమె వివరించారు. గ్రామంలో ఇలాంటి ఉపాధి కేంద్రాలు ఏర్పాటవడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గ్రామ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్వీస్ సెంటర్ యజమానికి అభినందనలు తెలియజేశారు. గ్రామాభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే మా ప్రాధాన్యత

జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా హెల్త్ చెక్?అప్ శిబిరం ప్రారంభించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





**వికారాబాద్, జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే తమ తొలి ప్రాధాన్యత అని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ యంత్రాంగం, జిల్లా పోలీస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన మెగా ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, జిల్లా ఏఆర్ విభాగం సిబ్బంది, హోం గార్డులు మరియు వారి కుటుంబ సభ్యులకు భారీ స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. విధి నిర్వహణలో నిత్యం మానసిక, శారీరక ఒత్తిడికి లోనయ్యే పోలీసుల ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం, వారిలో ధైర్యం, దృఢత్వాన్ని పెంపొందించడమే ఈ శిబిరం ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. శిబిరంలో భాగంగా నిపుణులైన వైద్య బృందం ఈసీజీ, రక్తపోటు (బీపీ), షుగర్, బాడీ మాస్ ఇండెక్స్ (దీవీ×), హృదయ స్పందన రేటు వంటి ప్రాథమిక పరీక్షలతో పాటు జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్, కార్డియాలజిస్ట్, డెంటల్ మరియు కంటి పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసి, తదుపరి చికిత్స కోసం తగిన సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం. సమాజ రక్షణలో అహర్నిశలు సేవలందించే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలుగుతారు" అని తెలిపారు. మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న పని ఒత్తిడిని దృష్టిలో ఉంచుకొని క్రమం తప్పకుండా వ్యాయామం, పౌష్టికాహారం, తగినంత విశ్రాంతి అవసరమని సూచించారు. ముందస్తు వైద్య పరీక్షల ద్వారా భవిష్యత్తులో తలెత్తే అనారోగ్య సమస్యలను ఆదిలోనే అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్?ఓ) స్వర్ణ కుమారి, డీఆర్?సీబీ డీఎస్పీ జానయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఏఓ ఖజామోహినోద్దీన్ పాల్గొన్నారు. అలాగే ప్రముఖ వైద్యులు సత్యనారాయణ, రాజశేఖర్ రెడ్డి, జగదీష్, చంద్రకాంత్, చిరంజీవి తమ వైద్య సేవలను అందించారు. ప్రభుత్వ ఆసుపత్రి, కంటినెంటల్, డా. అగర్వాల్ ఐ హాస్పిటల్, మాక్స్ విజన్, శ్రీ సాయి డెంటల్ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్, పలువురు సీఐలు, ఆర్?ఐలు, ఎస్?ఐలు, ఆర్?ఎస్?ఐలు, జిల్లా



పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. తమ సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టినందుకు పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

కార్మిక వ్యతిరేక విధానాలు మోడీ ప్రభుత్వం విడనాడాలి.

విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లులు కార్పొరేట్ శక్తులలాభాల కోసమే...

కార్పొరేట్ నియంతృత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెలో లక్షలాదిమంది రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు పాల్గొనాలి.

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

సూర్యాపేటలో కదం తొక్కిన కార్మిక వర్గం...

నల్లాల బావి నుండి కొత్త బస్టాండ్ వరకు మూడు కిలోమీటర్ల భారీ ప్రదర్శన, బహిరంగ సభ

భారీగా తరలివచ్చిన కార్మిక లోకం....





**సూర్యాపేట, జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలోఉన్న బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ కూలీల నోటిలో మట్టి కొట్టేందుకు వి. బి.జి రాంజీ పేరుతో కొత్త బిల్లు తెచ్చిందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ఆరోపించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆయా సంఘాలు దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో నల్లాల బావి సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో ప్రజా వ్యతిరేక రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్యలను పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలను తీసుకువస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబి జి రామ్ జి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు .ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ఈ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రజలను నమ్మించడం కోసం 125 రోజులకు పెంచారని చెప్పారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారని అన్నారు. 125 రోజుల పని నోటిఫైడ్ ఏరియాలకు మాత్రమే వర్తిస్తుందని బిల్లులో పేర్కొందన్నారు .కేంద్ర ప్రభుత్వము గత చట్టంలో 90 శాతం నిధులు ఇవ్వాల్సి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10% మాత్రమే ఖర్చు చేసేది అన్నారు. కానీ ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేయడం కొరకు రాష్ట్రాలు 40 శాతం వాటా చెల్లించాలని ఈ చట్టంలో పొందుపరిచారని విమర్శించారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి హామీ పనులు ఆగిపోతాయన్నారు .ఈ విధంగా ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతుందని చెప్పారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని దీని ద్వారా కార్మికుడు సంఘం పెట్టుకునే హక్కు నీ సమ్మె చేసే హక్కుని కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన నరేంద్ర మోడీ సర్కార్ రైతులు పెద్ద ఎత్తున సంవత్సర కాలంగా పోరాటం చేసి అనేకమంది అమరులై నరేంద్ర మోడీ మెడలు వంచి రెండు చేతుల క్షమాపణ చెప్పించిన ఘనత రైతు పోరాటందని అన్నారు.వెంటనే తప్పుడు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశంలోని 40 కోట్ల మంది కార్మికుల హక్కులను కార్పొరేట్ యజమానుల పాదాల కింద నలిపివేయాలనే లక్ష్యంతో కేవందేళ్ల కార్మిక ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను ఒక్క కలంతో తుడిచిపెట్టడమే లేబర్ కోడ్ల అసలైన ఉద్దేశమని అన్నారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్?ను పక్కనపెట్టి, పార్లమెంట్?లో ప్రతిపక్షాన్ని అణిచివేసి, ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూఈ చట్టాలనుఆమోదింపజేయడం నియంతృత్వ పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ఫిక్స్?డ్ టర్మ్ ఉపాధి పేరుతో శాశ్వత ఉద్యోగాల నాశనం, హైర్ అండ్ ఫైర్ విధానంతో ఉద్యోగభద్రత అంతమొందింపు, కనీస వేతనాన్ని నిర్వచించకుండా కార్మికుడిని ఆకలిచావుకు నెట్టడం, ట్రేడ్ యూనియన్ హక్కులపై ఆంక్షలు, కాంట్రాక్టు--వలస కార్మికులపై నిర్బంధంలేని దోపిడీ, ఈఎస్?ఐ, ఈపీఎఫ్?, గ్రాట్యుటీ వంటి సాంఘిక భద్రతా చట్టాల నిర్వీర్యం, తనిఖీ వ్యవస్థ రద్దు చేసి యజమానుల సెల్ఫ్ సర్టిఫికేషన్?కు చట్టబద్ధత కల్పించడం ద్వారా కార్మిక వర్గాన్ని పూర్తిగా నిరాధారులుగా మార్చడమే ఈ కోడ్ల లక్ష్యమని అన్నారు.మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కోసం పాలన సాగిస్తూ కార్మికుల జీవితాలపై బుల్డోజర్లు నడుపుతోందని, లేబర్ కోడ్లు కార్మిక వర్గంపై బహిరంగ యుద్ధ ప్రకటనతో సమానమని స్పష్టం చేశారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దు, పాత కార్మిక చట్టాల పునరుద్ధరణ, గౌరవప్రదమైన కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సాంఘిక భద్రత, ట్రేడ్ యూనియన్ హక్కుల సంపూర్ణ అమలే లక్ష్యంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కుల,మత,వర్గ భేదాలు లేకుండా కార్మికులు, ఉద్యోగులు, ప్రజలంతా ఏకమై పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు గట్టి రాజకీయ సమాధానం ఇవ్వాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొలిశెట్టి యాదగిరిరావు, కొప్పుల రజిత, దేవరం వెంకటరెడ్డి, మేరెడ్డి కృష్ణారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు చెరుకు ఏకలక్ష్మి, ఎం రాంబాబు, సేలం శ్రీను, ఎలక సోమయ్య గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జంపాల స్వరాజ్యం, పోసనబోయిన హుస్సేన్, సోమపంగా జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు మద్దెల జ్యోతి, వేల్పుల వెంకన్న, వల్లపు దాసు సాయికుమార్, పిండిగా నాగమణి, మిట్టపల్లి లక్ష్మి, చర్లపల్లి మల్లయ్య, దోసపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హన్వాడలో ఘనంగా క్రీడా ఉత్సవం: సీఎసచవతీతీచం క్రికెట్ ప్రీమియర్ లీగ్ 2026 -- మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ క్రీడాకారులను అభినందించి, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు హామీ









**మహబూబ్ నగర్. జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** హన్వాడ మండలం అయోధ్యనగర్?లో ఇటీవల ఘనంగా నిర్వహించిన సీఎసచవతీతీచం క్రికెట్ ప్రీమియర్ లీగ్ 2026 టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, టోర్నమెంట్?లో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. మంత్రిగారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వేదికలు యువతలో శారీరక, మానసిక అభివృద్ధికి కీలకంగా ఉంటాయని ఆయన తెలిపారు.

**క్రీడాకారులకు ప్రోత్సాహం, యువతకు స్ఫూర్తి:** టోర్నమెంట్ లో స్థానికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని క్రీడా ఉత్సాహాన్ని ప్రదర్శించారు. టీమ్స్ మధ్య నిశిత పోటీ జరిగింది. మంత్రిగారు క్రీడాకారుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించమని పేర్కొన్నారు.

స్థానిక ప్రతిస్పందన: స్థానికులు, యువకులు, క్రీడా అభిమానులు ఈ కార్యక్రమానికి ప్రశంసలు తెలిపారు. యువతను క్రీడా మార్గంలో ఆకర్షించడమే కాకుండా, సమాజానికి క్రీడా ఉత్సాహాన్ని అందించేలా చర్యలు తీసుకోవడం ఎంతో అవసరమని స్థానిక నాయకులు తెలిపారు.

**ముఖ్య సందేశం:** ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా విజ్ఞానం, సమర్థత పెంపొందించడమే కాక, సమాజంలో ఆరోగ్యవంతమైన పోటీ భావనను బలపరుస్తుందని అధికారులు పేర్కొన్నారు.



# ఈనెల 23న జరిగే టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా 4వ మహాసభ ను విజయవంతం చేయండి

– ముమ్మరంగా కొనసాగుతున్న సభ్యత్వ నమోదు

**సూర్యాపేట, జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 23 జరుగనున్న జిల్లా నాల్గవ మహాసభను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం తుంగతుర్తి, హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ పాల్వాయి జానయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ... సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఈనెల 23న జరగబోయే సూర్యాపేట జిల్లా నాలుగో మహాసభను జర్నలిస్టులందరూ విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డుల మంజూరు విషయంలో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటున్న వర్కింగ్ జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అడ్ హక్ కమిటీ కో కన్వీనర్లు ముషం హరిప్రసాద్, శ్రీరాముల కృష్ణ, లింగాల సాయి గౌడ్, వంగాల వెంకన్న, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్, తుంగతుర్తి మండల విలేకరులు ఎండి నజీర్, ఓరుగంటి శ్రీనివాస్, గుండగాని రామకృష్ణ , తడకమల్ల సురేష్, తడక మల్ల రమేష్, షేక్ జానీ, రమేష్, చిన్న లక్ష్మయ్య, శ్రీహరి, రహీము, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రూ.2.88 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీ..

– ఎమ్మెల్యే సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** కొత్తగూడెం కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం క్లబ్ వేదికగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 864 మహిళా శక్తి సంఘాలకు మొత్తం రూ.2,88,35,977 వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్న, మధ్యతరహా వ్యాపారాలు అభివృద్ధి చేసుకొని కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకోవాలని సూచించారు.మహిళా శక్తి సంఘాలు గ్రామీణ,పట్టణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా మారాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు,మెప్మా సిబ్బంది, ప్రజాప్రతినిధులు,మహిళా శక్తి సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కండేయ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలి



– మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన కమిటీ అధ్యక్షుడు మేక

– నాగరాజ్...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని 21 బుధవారం మార్కండేయ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు మేక నాగరాజు, ఉపాధ్యక్షులు ఐరేని రాజేందర్ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో బొమ్మెర గంగాధర్, అంద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు పొందిన అధ్యాపకుడికి ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 10 న భువనేశ్వర్ లో ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెల్ఫ్ రిలయన్స్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సెమినార్ లో సౌత్ క్యాంపస్ సోషల్ వర్క్ హెడ్ అయిన డా. అంజయ్య బందెల ను "భారత్ వికాస్ అవార్డ్ " తో సత్కరించారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెల్ఫ్ రిలయన్స్ ఆధ్వర్యంలో భువనేశ్వర్ ,ఒడిశా లోని ప్రెస్ క్లబ్ లో లిపచ్చని భవిష్యత్ దిశగా పునర్నిర్మాణంలిఅనే అంశంపై జాతీయ సదస్సు ను ఈ జనవరి 10 న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఉన్న మేధావులు తమ అభిప్రాయాలను పంచుకునేందుకు వేదికగా నిలిచింది. అలాగే వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మేధావులకు అవార్డ్ లతో సత్కరించారు. ఈ సందర్భంగానే డా.అంజయ్య బందెల ను భారత వికాస్ అవార్డ్ తో సత్కరించారు. దీన్ని పురస్కరించుకొని సౌత్ క్యాంపస్ లో నేడు ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపస్ అధ్యాపకుడికి అవార్డ్ రావడం చాలా సంతోషం అన్నారు. ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి అవార్డ్ ఇచ్చారని అన్నారు. అలాగే మిగతా అధ్యాపకులు స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్లో అవార్డ్ లు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. రాజేశ్వరి,హాస్టల్ వార్డెన్ డా.సునీత, చీఫ్ అధికారి డా.హరిత లక్కరాజు,ఖజూతీశీ డా. సరిత పిట్ల, అధ్యాపకులు డా.సబిత, డా.లలిత,డా.మోహన్ బాబు,డా.నాగరాజు,డా.కవిత తోరణ్, డా.ప్రతిజ్ఞ,డా.నారాయణ,డా.నరసయ్య,డా.రమాదేవి, వైశాలి,సునీల్, శ్రీనివాస్,డా.కనకయ్య,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లోకి యువజన కాంగ్రెస్ నాయకుల చేరిక




**మహబూబ్ నగర్. జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని 46వ డివిజన్?కు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. పట్టణ యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు అవైజ్ అలీ ఆధ్వర్యంలో పలువురు యువకులు బీఆర్?ఎస్?లోకి చేరగా, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీలు ఇచ్చి యువతను మోసం చేసిందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి ద్రోహం చేసిందని ఆరోపించారు. రానున్న పుర ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, సీనియర్ నాయకులు ఇమ్రాన్?తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడ్చర్లలో కంచుకోట గోపాల్ కుటుంబానికి డా.సి.లక్ష్మారెడ్డి పరామర్శ




**మహబూబ్?నగర్ జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** జడ్చర్ల పట్టణంలో ఇటీవల మరణించిన బాదేపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కంచుకోట గోపాల్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా గోపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, గోపాల్ మరణం తీవ్రంగా బాధించిందని, ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. ఈ కఠిన సమయంలో కుటుంబానికి తన పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడైన నిర్వహించండి, స్పష్టం చేసిన ప్రభుత్వం



**ఆలేరు జనవరి 19.(అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన తమకు సమ్మతమేనని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఎన్నికల కమిషన్కు ప్రభుత్వం తరపున లేఖ రాశారు. ఈ మేరకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన రిజర్వేషన్ల జాబితాలను ఎన్నికల కమిషన్కు పంపారు. ఎన్నికలకు ప్రభుత్వం తరపున ప్రక్రియ ముగిసింది అంటూ ఎస్టిసి ఇప్పటికే రూపొందించిన డ్రాఫ్ట్ షెడ్యూల్ను ముఖ్యమంత్రికి అందించిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. డ్రాఫ్ట్ను ముఖ్యమంత్రి ఆమోదించినట్లు విశ్వాసనీయ సమాచారం. మూడు రోజులలో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలు స్పష్టంగా అభిపిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు....

# మన్యంకొండలో హుండీ లెక్కింపు.. రూ.35.77 లక్షల ఆదాయం



**మహబూబునగర్, జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** మహబూబునగర్ జిల్లా మన్యంకొండలో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తమ మొక్కులు తీర్చుకుంటూ హుండీలో వేసిన నగదు మొత్తం రూ.35 లక్షల 77 వేల 912గా లెక్క తేలినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త అలహరి మధుసుదన్ కుమార్ తెలిపారు. ఆలయ ఈవో శ్రీనివాసరాజు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించగా, ఇన్?స్పెక్టర్ వీణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, ఎస్?బీఐ దేవరకద్ర బ్రాంచి సిబ్బంది, సత్యసాయి సభ్యులు సుధా, అలివేలమ్మ, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు. భద్రతా నిబంధనలను పాటిస్తూ పారదర్శకంగా లెక్కింపు చేపట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

అఖండ భూమి
మంగళవారం 20-01-2026

## స్వచ్ఛ భారత్ యాత్ర వాహనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవంతంగా కొనసాగుతున్న స్వచ్ఛ భారత్ యాత్రలో భాగంగా యాత్ర వాహనం 9వ రోజున కామారెడ్డి జిల్లా కలెక్టరేట్?కు సోమవారం చేరుకుంది. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వాటిని యంత్రాలలో వేయడం, తడి--పొడి చెత్త వేర్పాటు, వ్యర్థాల ద్వారా వస్తువుల తయారీ విధానాలపై ప్రదర్శన నిర్వహించారు. అలాగే జిల్లా అధికారులకు క్లీన్ అప్ డ్రైవ్పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో స్వచ్ఛ భారత్ యాత్ర విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్లాస్ట్ ఇండియా ప్రపంచ స్థాయి ప్లాస్టిక్ ఎగ్జిబిషన్?కు అనుసంధానంగా ఈ యాత్ర వాహనం ద్వారా ప్రతి జిల్లాలో స్వచ్ఛ భారత్ సిబ్బంది ప్రతిరోజూ సుమారు 41 కిలోమీటర్ల మేర కాలినడకన ప్రయాణిస్తూ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ యాత్ర 9వ రోజులో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్?కు చేరుకుందని, క్లీన్ డ్రైవ్ కార్యక్రమాల ద్వారా ప్రజలు, స్వచ్ఛంద సేవకులు కలిసికట్టుగా పరిసరాలు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ డ్రైవ్ ద్వారా చెత్త తొలగింపు, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ, మొక్కల నాటకం వంటి కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం పెరుగుతుందని అన్నారు. క్లీన్ డ్రైవ్ యొక్క ప్రధాన ఉద్దేశం పర్యావరణాన్ని ఆరోగ్యకరంగా ఉంచడమేనని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్ (స్థానిక సంస్థలు), డిఆర్డీఓ పీడీ శ్రీ సురేందర్, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి టిఆరచవతీతీచస్ పార్టీ జెండా దిమ్మలను,గద్దెలను కూల్చివేయమనటం రాజ్యాంగ విరుద్ధం

తీవ్రంగా ఖండించిన భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ



**భద్రాచలం, జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ హింసను దౌర్జన్యాలను ప్రోత్సహిస్తున్నట్లుగా బిఆరచవతీతీచస్ పార్టీ గద్దెలను జండా దిమ్మలను కూల్చివేయమంటూ మాట్లాడడం తీవ్ర ఇబ్బంది కరం అని బిఆరచవతీతీచస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఉద్యమ పార్టీగా అనేక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన బి ఆర్ ఎస్ పార్టీ జెండా దిమ్మలను గద్దెలను కూల్చమని బాధ్యత గల ముఖ్యమంత్రి పదవిలో ఉండి రేవంత్ రెడ్డి ఆ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని మానే రామకృష్ణ తీవ్రంగా ఖండించారు.అయ్యా రేవంత్ రెడ్డి గత 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు మీరు ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారంటీలు గడిచిన రెండు సంవత్సరాలలో ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మీరు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీకి మంచి ప్రజాదరణ ఇచ్చి 45% గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆరచవతీతీచస్ పార్టీకి పట్టం కట్టారు. ఈ విజయాన్ని చూసి మీరు తట్టుకోలేక జీర్ణించుకోలేక బిఆరచవతీతీచస్ పార్టీపై అవాక్కులు చవాకులు పేలటం సమంజసం కాదు.ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు స్వేచ్ఛగా శాంతియుతంగా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది కాబట్టి మీరు అది మరచి దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు.రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరింత బుద్ధి చెబుతారని రాబోయే 2029 శాసనసభ ఎన్నికల్లో మీకు కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, భవిష్యత్ రాజకీయాలు బిఆరచవతీతీచస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు పట్టం కడతారని పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలి

ప్రభుత్వ విప్ ను కోరిన సర్పంచ్ జ్యోతి...





**బొమ్మలరామారం జనవరి 19. (అఖండభూమి న్యూస్):** గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామ సర్పంచ్ బట్కిరి జ్యోతి బీరప్ప కోరారు. ఆదివారం నాడు కురుమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులోని నాగోల్ లో నిర్వహించిన కురుమ సామాజిక వర్గం సర్పంచులుగా విజయం సాధించిన వారికి నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో భాగంగా ఆమె ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర కురుమ సంఘం కార్యనిర్వహక అధ్యక్షులు బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్సీ, కురుమ సంఘం ట్రస్టు చైర్మన్ ఎగ్గే మల్లేశం, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం, ఇతర కురుమ సంఘం నాయకులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆమె వారి నుండి సన్మానం అందుకున్న అనంతరం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తమకు గ్రామ ప్రజలు నిరంతరం వెన్నంటి ఉంటున్నారని చెప్పారు.....

## క్షత్రియ మహిళల సంక్రాంతి నోము

-ముగ్గుల పోటీల నిర్వహణ..

-గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలో క్షత్రియ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి నోము, ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా క్షత్రియ మహిళా గ్రూప్ సభ్యులకు నోములు ఇచ్చి స్టీల్ ప్లేట్లను బహుకరించారు. నోము విశిష్టత తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు క్షత్రియ ప్రాంతీయ సమాజ్ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సంగీత ఖాందేశ్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పండిత్ వినీత, క్షత్రియ సమాజ్ మేనేజింగ్ కమిటీ రాష్ట్ర సభ్యురాలు గటడి స్వాతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ మహిళలు డిజె సులోచన, అల్జాపూర్ రాజ సులోచన, సంతని కమల, సాత్ పుతే మంజుల, ఘటడి జయశ్రీ, సరస్వతి, శాంతి, రూప, లలిత, జయ, మంజుల, కవిత, గీత, సునీత, ప్రమీల, రజని, రంజిత, లత, మమత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## కియో రాష్ట్ర ఏ గ్రేడ్ జడ్జిలుగా పేట కరాటే మాస్టర్లు

200 మంది కరాటే మాస్టర్ లతో పోటీపడి గెలిచిన పేట కరాటే మాస్టర్లు




**సూర్యాపేట, జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** కరాటే ఇండియా ఆర్గనైజేషన్ రాష్ట్ర ఏ గ్రేడ్ జడ్జిలుగా సూర్యాపేట పట్టణానికి చెందిన సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డూ అకాడమీ సీనియర్ కరాటే మాస్టర్ జె.వి.రమణ(చిన్న), ఆర్.సంతోష్ లు అర్హత సాధించారు. ఈ నెల 18న హైద్రాబాద్ లోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కియో, రెఫ్రీ, జడ్జి పరీక్షల్లో 200మంది కరాటే మాస్టర్లు పాల్గొనగా సూర్యాపేటకు చెందిన కరాటే మాస్టర్లు జె.వి.రమణ, సంతోష్ లు అర్హత సాధించారు. ఈ మేరకు కియో రాష్ట్ర సెక్రటరీ మళయాల రామస్వామి, కోశాధికారి మల్లికార్జున్, సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డూ అకాడమీ పౌండర్ జె.శ్రీనివాస్ ల చేతుల మీదుగా అర్హత పత్రాలను అందుకున్నారు. జడ్జి పరీక్షలో అర్హత సాధించిన సదరు కరాటే మాస్టర్లను కియో రాష్ట్ర అధ్యక్షులు, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సినీ హీరో సుమన్ లు అభినందించారు.

## అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత



**బూర్గంపాడు, జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు డేగ కను వేసి ఇసుక అక్రమ దారులపై చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో గల ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక లారీని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు పోలీసులకు రహస్య సమాచారం అందింది.ఈ క్రమంలో బూర్గంపాడు పోలీసులు పక్కా ప్రణాళికతో చెక్ పోస్ట్ వద్ద మాటు వేశారు. సోమవారం ఇసుకతో వెళ్తున్న టీఎస్ 04 యుఏ 6739 లారీని ఆపి తనిఖీ చేయగా ఇసుక రవాణా కు సంబంధించిన ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ ఇసుక తరలింపు సూత్రధారులను శిక్షించాలని, కేవలం వాహనాలను పట్టుకొని వదిలివేయడం కాకుండా ఈ ఇసుక మాఫియా వెనుక ఉన్న అసలు అక్రమార్కులను గుర్తించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పూర్తిస్థాయి విచారణ జరిపి యజమానులపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.పోలీసుల తీరుపై సర్వత్ర ఉత్కంఠంగా ఉంది ప్రస్తుతం పట్టుబడిన లారీ విషయంలో పోలీసులు ఎలా వ్యవహరిస్తారన్నది ప్రజల్లో చర్చనీయంగా మారింది. సాధారణంగా ఇలాంటి సమయాల్లో నాయకుల నుండి ఒత్తిళ్లు,దానితోపాటు ఇసుక అక్రమార్కులను కాపాడే ప్రయత్నం సహజం.ఈ విషయంలో పోలీసులు నిబంధనలు,చట్ట ప్రకారం కేసు నమోదు చేసి నిజాయితీని చాటుకుంటారా లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాన్ని విడిచి పెడతారా అనేది వేచి చూడాలని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా సాధికారతకు 'చేయూత'.. కామారెడ్డిలో వడ్డీ లేని రుణాల సందడి..!



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** 582 సంఘాలకు ?1.91 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియం సోమవారం జనసందడిగా మారింది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో జరిగిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మహిళా లోకంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, 582 స్వయం సహాయక సంఘాలకు కలిపి రూ. 1,91,83,496 (ఒక కోటి 91 లక్షల 83 వేల 496 రూపాయల) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ. మహిళల ఆర్థిక ఎదుగుదలే ప్రభుత్వ లక్ష్యం. ప్రతికుటుంబానికి వెన్నెముక మహిళ. ఒక ఇంటి అభివృద్ధి ఆ ఇంటి ఆడపడుచు ఆర్థిక స్థితిగతులపైనే ఆధారపడి ఉంటుంది. మీరు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే మా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. ఈ నిధులు మీ వ్యాపారాలకు, మీ పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడి కావాలి. గతంలో వడ్డీలు కట్టలేక మహిళా సంఘాలు పడ్డ ఇబ్బందులు నాకు తెలుసు. కానీ ఇప్పుడు ఆ భయం వద్దు. పైసా వడ్డీ లేకుండా ప్రభుత్వం మీకు అండగా నిలుస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలి. కామారెడ్డిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతాం. ముఖ్యంగా మహిళా సాధికారత విషయంలో ఎలాంటి రాజీ పడబోం. మెప్మా ద్వారా ఇలాంటి ఎన్నో పథకాలను నేరుగా మీ దరికి చేరుస్తాం అన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ. ప్రభుత్వం అందిస్తున్న ఈ రుణాలను మహిళలు సరైన మార్గంలో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నిలదొక్కుకోవాలి. తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించడం ద్వారా మరిన్ని నిధులు పొందే అవకాశం ఉంటుంది. జిల్లా యంత్రాంగం మహిళా సంఘాల బలోపేతానికి ఎల్లప్పుడూ సహకరిస్తుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుమోహన్, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, ఎమ్మార్వో మరియు ఇతర శాఖల అధికారులు, భారీ సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. లబ్ధి పొందిన మహిళలు షబ్బీర్ అలీ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

## రాజకీయాలకతీతంగా సంఘాన్ని బలోపేతం చేయాలి




జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



విద్యా నిధికి రూ లక్షలు చెక్కు అందజేసిన మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట, జనవరి 19 అఖండ భూమి న్యూస్):** రెడ్డిలంతా ఐక్యంగా ఉండి రాజకీయాలకతీతంగా రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, బీఆరచవతీతీచస్ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి లు అన్నారు. సోమవారం స్థానిక సీతారామ ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంతో పాటు క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం రెడ్డిలదని అందుకే మనమంటే సమాజానికి ఈర్ష్య అన్నారు. మనలో అనేక మంది డాక్టర్లు, లాయర్లు ఉన్నారని వారంతా ప్రతి రోజు ఓ గంట పాటు మన వర్గానికి ఉచిత సేవలు అందించాల్సింది విజ్ఞప్తి చేశారు. రెడ్డిలంటే పౌరుషమని, నాయకత్వం, త్యాగగుణమని లీడర్ షిప్ అనేది రెడ్డిలు తయారు చేసుకుందే తప్ప ఎవరో ఇస్తే వచ్చింది కాదన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెడ్డి సంక్షేమ భవన్ ఏర్పాటుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని అందుకు కావాల్సిన మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పేద విద్యార్థుల చదువు కోసం విద్యానిధికి రూ లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండపల్లి వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా చిలుముల సునీల్ రెడ్డి, కోశాధికారిగా మద్ది సైదిరెడ్డి, ఉపాధ్యక్షులుగా తుమ్మ రాంచంద్రారెడ్డి, కొండేటి విజయ్ పాల్ రె డ్డి, కాసర్ల చంద్రారెడ్డి, దండ అరవింద్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా గంగ లింగారెడ్డి, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శ్రీధర్రెడ్డి, చిలుముల సైదిరెడ్డి, కో-ఆర్డినేటర్లుగా దండ వెంకటరెడ్డి, కొణతం వెంకట్రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వెన్న వెంకట్రెడ్డి, గుత్త సోమిరెడ్డి, గవ్వ కేశవరెడ్డి, మంగళంపల్లి వీరారెడ్డి, వెన్న లింగారెడ్డి, పగడాల ఉపేందర్రెడ్డి, గుత్తికొండ రమేష్ రెడ్డి, సామ వెంకటరెడ్డి, ముదిరెడ్డి వెంకటరెడ్డి, చింతరెడ్డి పాపిరెడ్డి, ఏలేటి ప్రవీణ్ రెడ్డి, సూరం అనిల్రెడ్డిలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్రెడ్డి, గోదాల రంగారెడ్డి, నూకల సుదర్శన్రెడ్డి, వెంకటరెడ్డి, ఇరిగి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకం పెద్దింటి ఆడపిల్లలకు గొప్ప వరం



చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల....

**ఆలేరు జనవరి 19. (అఖండభూమి న్యూస్):** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం మూడు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలోని తన కార్యాలయంలో యాదగిరిగుట్ట మండలంలోని పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పేదింటి ఆడబిడ్డల పెళ్లిల కోసం ఆర్థిక భారం పడకుండా కళ్యాణ లక్ష్మి పథకం దోహదపడుతుందని చెప్పారు. నూతనంగా పెళ్లయిన అర్హులైన ఆడపిల్లలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా వేలాది పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని ఆశ భావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డి గణేష్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మల్లాపూర్ సర్పంచ్ మంగ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, చొల్లేరు సర్పంచ్ చిన్నం మమత శ్రీనివాస్, చెల్లెరు మాజీ ఎంపిటిసి సభ్యురాలు కుక్కలకొండ అరుణ నిమ్మయ్య, ఎరుకల హేమేందర్ గౌడ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు....

## ఐద్వా జాతీయ మహాసభలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలి రావాలి




ఐద్వా మండల కార్యదర్శి నాగమణి పిలుపు...

**భువనగిరి జనవరి 19. (అఖండభూమి న్యూస్):** జనవరి 25 నుండి 28 వరకు హైదరాబాదులో నిర్వహిస్తున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా 25న నిర్వహిస్తున్న బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఐద్వార్ మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో జాతీయ మహాసభల సందర్భంగా ముద్రించిన గోడప్రతులను ఆమె మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మనువాద పాలనతో రోజురోజుకు మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీల వంటి సామాజిక మాధ్యమాలే కారణమని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. వీటిని నిషేధించడంలో బిజెపి ప్రభుత్వం తీవ్రంగా విఫలమయ్యిందని విమర్శించారు. వెంటనే మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐద్వా పోరాటాల ఫలితంగా మహిళల రక్షణ కోసం అనేక చట్టాలను, హక్కులను సాధించామని గుర్తు చేశారు. ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ మహిళలపై నేరాలు తగ్గకపోవడం బాధాకరమని అన్నారు. గృహహింస చట్టం, ఆస్తి హక్కు చట్టం, మహిళలకు రిజర్వేషన్లు ఇతర హక్కులను ఉద్యమాల ఫలితంగానే పొందామని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నేటికీ 33% మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. వెంటనే చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, భవిష్యత్తు ఉద్యమాల కోసం నిర్వహిస్తున్న జాతీయ మహాసభ సందర్భంగా 25న నిర్వహించిన భారీ బహిరంగ సభకు మహిళలు పెద్ద సంఖ్యల తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిద్వా నాయకురాల్లు బొల్లపల్లి లీల, ఏదునూరి కళ్యాణి, నోముల జ్యోతి, ఆకుల హేమలత, ఎండి నజీమా, బోల్లెపల్లి శ్రీలత, నారగోని సంజన, దేవరపల్లి లక్ష్మి, మంజరి వనజ, కొత్తపల్లి అనిత, గోగు నాగలక్ష్మి, నరగోని తులసమ్మ, కడమంచి లక్ష్మి, మానుపాటి సత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు...

అఖండ భూమి

మంగళవారం 20-01-2026

# కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

ప్రజలకు పిలుపునిచ్చిన ప్రజా సంఘాల నాయకులు...



**ఎల్బీనగర్ జనవరి 19. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలంతా సమర్థం కావాలని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి లు పిలుపునిచ్చారు. సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన సభలో వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తన పాలన కొనసాగిస్తూ, ఓట్లేసి గెలిపించిన ప్రజలపై ఆర్థిక బాలలు మోపుతుందని మండిపడ్డారు. కార్మిక వర్గం కీళ్ల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన నూతన లేబర్ కోడ్లను తీసుకువచ్చారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను సిఐటియు నిరంతరం వ్యతిరేకిస్తూ, కార్మిక వర్గాన్ని చైతన్యం చేస్తుందని చెప్పారు. విద్యుత్ వర్ణ బిల్లు పేరుతో రైతాంగానికి వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తూ విద్యుత్తు సవరణ బిల్లు తీసుకువచ్చిందని తెలిపారు. నూతన విద్యుత్ విధానం వలన రైతా గానికి ప్రస్తుతం అందిస్తున్న విద్యుత్ సబ్సిడీని ఎత్తివేయడానికి విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చారని ఆక్షేపించారు. ఇటీవల గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచి, వి బి జి రాంజీ చట్టాన్ని అక్రమ మార్గంలో తీసుకువచ్చారని అన్నారు. పారిశ్రామికవేత్తలకు కార్మికులు అందుబాటులో లేరనే కుంటి సాకుతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు. గత 15 సంవత్సరాల నుండి కనీస వేతనాల సవరణ చట్టాలను సవరించకుండా, కార్మికులతో వ్యక్తి చాచరి చేయించుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. వెంటనే అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, జిల్లా నాయకుడు సిహెచ్ కృష్ణయ్య, రామస్వామి, సిహెచ్ వెంకన్న, కడారి రాములు, కాశయ్య, దండు రాధా, భారతమ్మ, రాధమ్మ, కృష్ణమూర్తి, కాళ్ళ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.....

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన : డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేత...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ నల్గొండ పట్టణం జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ పట్టణంలోని రెండవ పట్టణం (2టౌన్)నిఘా విభాగానికి చెందిన కానిస్టేబుల్ రఘుపతి రెడ్డి సతీమణి పులగం గీత రెడ్డి,కారు ప్రమాదం లో మరణించడం జరిగింది..ఆమె మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు (డిసిసి)పున్న కైలాస్ నేత...

# తిరుమలేశును పరామర్శించిన గొంగిడి....



**రాజాపేట జనవరి 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల బిఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్? ఇటీవల ప్రమాదవశాత్తు చేతులకు మంటలు అంటుకుని తీవ్ర గాయాల పాలు అయిన విషయం తెలుసుకున్న మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి సోమవారం నాడు తిరుమలేశ్ నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆరచవతీతీచస్ మండల మహిళ విభాగం అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, నాయకులు చామకూర గోపాల్ గౌడ్, సంధిల భాస్కర్ గౌడ్, చింతలపూరి వెంకటరామిరెడ్డి, పల్లె సంతోష్ గౌడ్, గుంటి కృష్ణ, గుర్రం నర్సింహులు, చెరుకు కనకయ్య, మిట్ట కార్తీక్ గౌడ్, కిషన్, బాబు, ఉప్పలయ్య గౌడ్, రాజు, వరుణ్ రమేష్, కటకం వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు....

# విబి జి రామ్ జి పథకం గ్రామీణ పేదలకు తీరని నష్టం


ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షపతి....

నూతన లేబర్ కోడ్లతో భారత కార్మిక వర్గానికి ఉరితాళ్లే....



**రాజపేట జనవరి 19. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంటులో ఎలాంటి చర్చలు లేకుండానే సంఖ్యా బలంతో రద్దుచేసి, నూతనంగా తీసుకువచ్చిన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం రాబోయే కాలంలో ఒక సంక్షోభ పథకంగా మారుతుందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ లు అన్నారు. సోమవారం నాడు కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న సబ్బండ వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట తహసిల్దార్ కార్యాలయం ముందు వారు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల ద్వారా అనేక లబ్ధి పొందడాన్ని జీర్ణించుకోలేని బిజెపి ప్రభుత్వం నూతన లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఆసరాగా నిలిచే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి, విబిజీ రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి, గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అన్ని వర్గాల ప్రజలు తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జూకంటి ప్రవీణ్, వీఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడాల బిక్షపతి, ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్, జిల్లా నాయకులు బర్మ బాబు, చీరబోయిన కొమురయ్య, గడ్డం మంకయ్య, ఎర్ర మల్లేష్, కొంగరి సాయిరాం, గడ్డం యాదగిరి, బరిగే రాములు, దొంతి బిక్షపతి, పుష్పమ్మ, చిన్న పుష్పమ్మ, గజరాజు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు....

# ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక "శివమాల ధారణ"...!



**చండూరు మండలం జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** హిందూ ధర్మంలో శివారాధనకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. భక్తులు తమ కోరికలు నెరవేరాలని, మోక్షం సిద్ధిస్తుందని నమ్మి చేపట్టే విశిష్ట ఆధ్యాత్మిక ప్రక్రియే "శివ దీక్ష" లేదా "శివమాల ధారణ". మండల కాలం (41 రోజులు) లేదా 21 రోజుల పాటు అత్యంత కఠిన నియమాలతో సాగే ఈ దీక్ష, మనిషిలోని అరిషడ్వర్గాలను జయించి, ఈశ్వర తత్వాన్ని పొందేందుకు మార్గం చూపుతుంది అని చండూరు మున్సిపాలిటీ అంగడిపేట కు చెందిన బొల్లం శంకర్ గురుస్వామి (11వ పడి) మాల ధరించిన ప్రతి ఒక్క స్వాములు నిష్ట నియమాలతో ఉంటే ఆ పరమశివుని దీవెనలు, అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని, ఆయన ఒక ప్రకటనలో తెలిపారు..

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు పట్టణ కేంద్రంలో సోమవారం నాడు జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక ఇంద్రపాటి ముత్యాలమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా సగర సంఘం మరియు చండూరు పట్టణ సగర సంఘం సంయుక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సగర సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రత్యేక పూజల అనంతరం క్యాలెండర్?ను ఆవిష్కరించారు.?.సగర కులస్తులందరూ ఐకమత్యంతో ఉంటూ..సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర నాయకులు కల్లెట్ల మారయ్య సాగర్, నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు బల్గూరి కరుణాకర్ సాగర్, చండూరు పట్టణ సగర సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ వీరితో పాటు పలువురు స్థానిక సగర సంఘం నాయకులు, సభ్యులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు..

# పారిశ్రామికం వెలవెల!

## పెట్టుబడిదారుల్లో గుబులు రేపుతున్న కక్షా రాజకీయాలు



రాష్ట్రంలో కొద్దిరోజులుగా నెలకొన్ని ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు వైఖరితో పారిశ్రామికరంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్కచూపులు చూసే పరిస్థితి నెలకొన్నది. ఓ వైపు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఏపీలో భారీగా పారిశ్రామికవాడల అభివృద్ధి జరుగుతుండగా, మరోవైపు హైడ్రా వంటి కొత్తకొత్త వ్యవస్థలతో ప్రభుత్వమే ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేయడంతో రాష్ట్ర భవిష్యత్తుపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు రావాలంటే ముఖ్యంగా ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకం ఏర్పడాలి. ఆ తరువాత శాంతిభద్రతలు అదుపులో ఉండడం, సహృద్భావ వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలు ప్రభావితం చేస్తాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక పరిస్థితులన్నీ తలకిందులయ్యాయి. పదేళ్లపాటు సజావుగా సాగిన పారిశ్రామిక రంగంలో ఓ విధమైన స్తబ్ధత నెలకొన్నది. ప్రభుత్వంలోని ప్రముఖుల ప్రతీకార రాజకీయాలకు పాల్పడటంతో అశాంతి నెలకొన్నది. విపక్ష నేతలే లక్ష్యంగా రోజుకో అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి విచారణలు, దర్యాప్తులు చేపట్టడంతో అలజడి వాతావరణం ఏర్పడింది. దీనికితోడు అక్రమ నిర్మాణాల పేరుతో చేపట్టిన కూల్చివేతల కార్యక్రమం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. పేదల గుడిసెలతోపాటు భారీ భవంతులను కూడా నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంతో కొత్తగా ఇళ్లు, ప్లాట్లు కొనుగోలు చేసేవారు వెనక్కితగ్గుతుండగా, అన్నీ సవ్యంగా ఉన్న ఇళ్లకు సంబంధించిన యజమానులు కూడా భయాందోళనలకు గురవుతున్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తదితర రంగాలకు ఎంతో ప్రధానమైన సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. అప్పటి ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై ప్రముఖ కంపెనీ కేన్స్ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక అది గుజరాత్‌కు మకాం మార్చడం గమనార్హం. ముఖ్యంగా గుజరాత్‌లో ఇప్పటికే పలు సెమీకండక్టర్ల కంపెనీలు కొలువుదీరి అక్కడి ఎకోసిస్టం అభివృద్ధి కావడం, మన రాష్ట్రంలో ప్రభుత్వ విధానాలు పరిశ్రమకు అనుకూలంగా లేకపోవడంతో సెమీకండక్టర్ కంపెనీలు గుజరాత్‌కు క్యూ కడుతున్నాయి.

### ఎగరేసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్

ఇదిలావుంటే, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కావడంతో అభివృద్ధి వేగం పెరిగింది. ఇటీవల పరిశ్రమల శాఖ అధికారులతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో 100 పారిశ్రామికవాడల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఒక్కో ఇండస్ట్రియల్ పార్క్ 100 ఎకరాలకు తగ్గకుండా ఉండాలని అధికారులకు స్పష్టంచేశారు. అంతేకాకుండా కొత్త ఓడరేవులు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలైన్ల అభివృద్ధి, ఇతర నగరాలతో రోడ్డు కనెక్టివిటీని పెంచేందుకు స్పష్టమైన కార్యప్రణాళికలు ప్రకటించారు. ముఖ్యంగా గతంలో ఏర్పాటుచేసిన ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం 99 ఏళ్ల లీజుకు భూములను సరసమైన ధరలకు సమకూర్చడంతోపాటు అనేక విధాలుగా పన్నురాయితీలను ప్రకటించింది. దీంతో తెలంగాణకు వచ్చే పెట్టుబడులకు ఏపీకి తరలిపోతున్నాయి. ఏపీలో సుస్థిర ప్రభుత్వం, కేంద్రం సహకారం పుష్కలంగా ఉండటం, శాంతిభద్రతల సమస్య లేకపోవడంతో పెట్టుబడిదారులు అక్కడివైపు చూస్తున్నారని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం పెట్టుబడులకు అనుకూలంగా లేదని, కక్షపూరిత రాజకీయాలతో తమకు నష్టం జరుగుతున్నదని పెట్టుబడిదారులు భయపడుతున్నారని వారు పేర్కొంటున్నారు. గత సంవత్సరకాలంగా ప్రభుత్వం ఒప్పందాల పేరుతో హడావుడి చేస్తున్నప్పటికీ వచ్చిన కంపెనీ ఒక్కటీ లేదని, దీన్నిబట్టి రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకోవచ్చని వారు చెబుతున్నారు. కక్షపూరిత చర్యల వల్ల రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పెట్టుబడి పెట్టేవారు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. మన పెట్టుబడి సురక్షితమేనా? ఇక్కడ పెట్టుబడి వల్ల మనకు లాభాలొస్తాయా? అనే విషయాలు వారు ఆలోచిస్తారు. కాబట్టి ప్రభుత్వాలు కక్ష రాజకీయాలు కాకుండా చట్టబద్ధమైన చర్యలు మాత్రమే చేపట్టాలి.

# జీవన్ రెడ్డి కా ఖేల్ షురూ

-మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి..?

-చక్రం తిప్పుతున్న బీఆరచవతీతీచస్..

-భీమ్గల్ లో ప్రశాంత్ రెడ్డి..

-ఆర్మూర్ లో జీవన్ రెడ్డి..





-17వ వార్డు లో బీఆరచవతీతీచస్ పార్టీలో జోరుగా చేరికలు..

-మోసపూరిత కాంగ్రెస్ హామీలను ప్రజలు గుర్తించారు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడ్డ కొద్ది బీఆరచవతీతీచస్ పార్టీ ఊపందుకుంటుంది. ఒక్క బిజెపి పార్టీతోనే పోటీ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ భావించింది. మైనారిటీ వార్డుల్లో బిజెపి పార్టీ నుండి పోటీ చేయడానికి అభ్యర్థులు దొరకరని అనుకుంటున్న సమయంలో 17వ వార్డులో సోమవారం భారీ ఎత్తున మైనారిటీలు ఇతరులు బీఆరచవతీతీచస్ పార్టీలో చేరడంతో బిఆరచవతీతీచస్ పార్టీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంది. మైనారిటీ వార్డుల్లో బిఆరచవతీతీచస్ పార్టీ నుండి మైనారిటీ అభ్యర్థులను నిలబెట్టి కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసి, మిగతా వార్డుల్లో అంగ బలం, ఆర్థిక బలం ఉన్న అభ్యర్థుల కోసం అన్వేషణ మొదలుపెట్టింది. రాజకీయాల్లో మేధావిగా పేరుపొందిన బిఆరచవతీతీచస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ఇరు పార్టీలకు కొరకరాని కొయ్యగా మారి ఇరు పార్టీలకు ఇబ్బందులు పెడతాడు అనడంలో సందేహం లేదు. తాజాగా మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ని ఆరు మురుకు పిలిపించడంతో జీవన్ రెడ్డి ఎలాంటి ఆలోచనలతో ఉన్నాడో ఊహించుకోవచ్చు.

**బీఆరవస్ పార్టీలో చేరికల జోరు**

మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 17వ వార్డులో ఇమ్రాన్, భార్య కౌసర్ బేగం తో పాటు మరికొందరు భారీ ఎత్తున బిఆరచవతీతీచస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. మహిళలకు 2500 పెన్షన్ నుండి 4000 కు పెంచుతామని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లో తులం బంగారం వంటి హామీలు ఏవి అమలు కాలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి మాయమాటలు నమ్మి మోసపోయామని ఆర్మూర్ ప్రజలు బాధపడుతున్నారన్నారు. కెసిఆర్, జీవన్ రెడ్డి ల నాయకత్వాన్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కెసిఆర్, కేటీఆర్ సహకారంతో జీవన్ రెడ్డి ఆర్మూర్లో 500 కోట్ల రూపాయలతో ఊహించని రీతిలో అభివృద్ధి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ మోసానికి ప్రతీకారం తీర్చుకునేందుకు ఆర్మూర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొంది మున్సిపల్ పై గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, సీనియర్ నాయకులు పూల సుధాకర్, జి జి రామ్, సుంకరి రవి, దోండి శ్యాం, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు

# ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే

బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? నూతన సంవత్సరంలో బంగారం రేట్లు కాస్త స్థిరంగానే కొనసాగుతున్నాయి. గురువారంతో పోల్చుకుంటే ఈ రోజు (డిసెంబర్ 11న) బంగారం ధరల్లో స్వల్పంగా పెరుగుదల నమోదైంది. ఈ నేపథ్యంలో నేడు (డిసెంబర్ 11న) ఉదయం 7.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 79, 630 వద్ద కొనసాగుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 72, 860గా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 79, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 73, 010కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 79, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 72, 680కి చేరింది. వెండి ధర మాత్రం పెరిగింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)



హైదరాబాద్‌లో రూ. 79, 480, రూ. 72, 860
విజయవాడలో రూ. 79, 480, రూ. 72, 860
ఢిల్లీలో రూ. 79, 630, రూ. 73, 010
ముంబైలో రూ. 79, 480, రూ. 72, 860
వడోదరలో రూ. 79, 530, రూ. 72, 910
కోల్‌కతాలో రూ. 79, 480, రూ. 72, 860
చెన్నైలో రూ. 79, 480, రూ. 72, 860
బెంగళూరులో రూ. 79, 480, రూ. 72, 860
కేరళలో రూ. 79, 480, రూ. 72, 860
పుణెలో రూ. 79, 480, రూ. 72, 860

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 1, 01, 100
విజయవాడలో రూ. 1, 01, 100
ఢిల్లీలో రూ. 93, 600
చెన్నైలో రూ. 1, 01, 100
కోల్‌కతాలో రూ. 93, 600
కేరళలో రూ. 1, 01, 100
ముంబైలో రూ. 93, 600
బెంగళూరులో రూ. 93, 600
వడోదరలో రూ. 93, 600
అహ్మదాబాద్‌లో రూ. 93, 600

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559